సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




సోమవారం 9, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు


## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని, వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు. 2లో

# విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

- రాకాసితండా ప్రజలు వరద కారణంగా సర్వస్వం కోల్పోయారు
- తండా ప్రజలు తమకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారని, అందరి ఆమోదం ప్రకారం రాకాసితండాను సురక్షిత ప్రాంతానికి మార్చే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు



ఖమ్మం, సూర్య బ్యూరో : తిరుమాలాయపాలెం, రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పర్యటించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు.వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైపరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కొవాలన్నారు.

2వ పేజీలో...



## భారీ మొత్తంలో నిషేధిత గంజాయి పట్టివేత

- సీలేరు నుంచి హైదరాబాదుకు తరలించే ప్రయత్నం
- 246 కేజీల గంజాయి స్వాధీనం
- పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు

3వ పేజీలో...



## వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనకాడం

### మధిర నియోజకవర్గంలో ముంపు ప్రాంతాలలో విస్తృతంగా పర్యతించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మధిర, సూర్య మేజర్ న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృతగా పర్యతించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు , చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి భారీ వర్షాల వల్ల ప్రజలు అంటురోగాలభారీన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 8లో



## కొత్తగూడెంలో భారీగా సారా బెల్లం పట్టివేత

### వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ జయశ్రీ

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణపరిధిలో భారీగా సారా బెల్లాన్ని ఎక్సైజ్ సీఐ జయశ్రీ పట్టుకోవడం జరిగింది. సిఐ తెలిపిన వివరాలప్రకారం... శుక్రవారం రాత్రి విశ్వసీయ సమాచారం మేరకు మేదర బస్తి ఏరియాలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 2లో



## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కూలిన పత్తి

- మొక్క చూపిస్తున్న బీద రైతు వినుకొండ శ్రీనివాసరావు
- తాళ్లూరు వెంకటాపురంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి పైరు
- అకాల వర్షంతో పత్తి మిర్చి పంటలకు అపార నష్టం
- నేల వాలిన పూత,పిందే

దిగాలు పడ్డ రైతన్నలు

6లో

సూర్య
www.suryaa.com
సోమవారం 9, సెప్టెంబర్ 2024

# విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిన భారీ వర్షాలు

**క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు -**

"వర్ష ప్రభావిత ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిని పూర్తి స్థాయిలో అందరం ఆదుకోవాలి. సామాజిక సంస్థలు కానీ ప్రభుత్వాలు కానీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్టేట్ డిజాస్టర్‌కు సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. కావాల్సినన్ని నిధులు కేంద్రం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాధికారులు నష్ట సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో తీసుకోవడం అయ్యాక ప్రజలకు కావాల్సినవి చేస్తారు." – కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సాయం రాష్ట్ర సర్కార్ ఎప్పుడు ఆశిస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. "కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల



కోసం ఉన్న ప్రభుత్వాలు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు, కానీ ఇలాంటి విపత్తు జరిగినప్పుడు మాత్రం వాటికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దగ్గర సహాయం ఆశిస్తుంది. దానికి కేంద్ర మంత్రులు కానీ, ఎంపీలు కానీ రాష్ట్రానికి వారు సహాయం చేయాలని కోరుతున్నాం. ఇప్పటికి వారు సహాయం చేస్తున్నారు. మనస్ఫూర్తిగా వారికి అభినందనలు. కృతజ్ఞతలు తెలుపుతున్నాను."– పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ. మాజీ ఎంపీపీ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాద్, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ రోహిత్ రాజు

మొదటి పేజీ తరువాయి

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు, పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేశారు.

# ఘనంగా గణపతి కి పూజలు

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మధుర బస్తిలో ఏర్పాటు చేసిన విజయ విఘ్నేశ్వర స్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండో రోజు ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో యెర్రా లింగేశ్వర్ దంపతులు, దుగ్గి శివప్రసాద్ దంపతులు, యెర్రా సర్వేష్ దంపతులు తోపాటు మాల ధారణ చేసిన స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# వై.సి.ఓ.ఎ క్లబ్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు చేసిన జిఎం జాన్ ఆనంద్ దంపతులు**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా వై.సి.ఓ.ఎ క్లబ్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ దంపతులు, అదే విధంగా ఎస్ఓటు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు దంపతులతో పాటు ఇల్లందు ఏరియా సింగరేణి అధికారులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఏం మాట్లాడుతూ ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలు 9 రోజుల పాటు ఘనంగా నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మహేష్, సెక్యూరిటీ అధికారి



అంజిరెడ్డి, ఇతర అధికారులు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో భారీగా సారా బెల్లం పట్టివేత

మొదటి పేజీ తరువాయి

ఈ దాడులలో పది లీటర్ల నాటుసారా, 70 కేజీల పట్టిక, 3740 కేజీల బెల్లం పట్టుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ 2 లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. టాటా బొలెరో వెహికల్ లో ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమంగా రవాణా చేస్తుండగా వాహనాన్ని పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ బెల్లాన్ని ఆంధ్రప్రదేశ్లోని తణుకు నుంచి కొత్తగూడెం తీసుకొని వచ్చారని నేరస్తులు అంగీకరించినట్లు తెలిపారు. ఏలూరు జిల్లా అకిరా పల్లి గ్రామం చెందిన షేక్ బాజీ అనే వ్యక్తిని అదుపులోకి తీసున్నామన్నారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ కిరణ్ ,సత్యనారాయణ, సాయి పల్లవి,పాల్గొన్నారు.

# చండ్రుగొండలో అత్యధికంగా 93.8 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు










**పొంగిపొర్లుతున్న వాగులు వంకలు లోతట్టు ప్రాంతాలు జలమయం**

**ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు అవస్థలు పడ్డ ప్రజలు**

**చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న వాగులు వంకలు, ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో లోటట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. మండల వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఇండ్లలోకి వర్షం నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఒక్క రోజులోనే చండ్రుగొండలో 93.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఈ వర్షానికి ఎదుళ్ళ వాగు ఉధృతంగా ప్రవహించి చండ్రుగొండ సీతాయిగూడెం వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిపై నుంచి నీళ్లు వెళ్లడంతో ప్రజలు ఎవరు అటు వైపు వెళ్లకుండా పంచాయతీ అధికారులు వాగుకు ఇరువైపులా ట్రాక్టర్ ట్రక్కులను, ట్యాంకర్లను అడ్డంగా పెట్టారు. పోలీసు వారు సైతం వాగుల వద్ద నిఘా ఏర్పాటు చేసి ప్రయాణికులు అటువైపు వెళ్ళకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే పోకలగూడెం, బాల్యతండా, గ్రామాల మధ్య వాగు, గానుగుపాడు, అన్నారంతండా, ల మధ్య ఉన్న వాగులపై నుంచి కూడా వరదలు రావడంతో అటువైపు కూడా ప్రయాణికులు వెళ్ళకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామపంచాయతీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంకా జిల్లావ్యాప్తంగా రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్పితే బయటికి ఎవరు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.



# ఎమ్మెల్యే కోరంకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు జర్నలిస్టులు ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్, ఉపాధ్యక్షులు శనిగారపు రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, రమేష్, రమణ, దానియల్, చాదర్ల సంతోష్, నందు, శేఖర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు**







**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినం వేడుకలను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కనకయ్య ఆయన సతీమణి లక్ష్మితో కలిసి తొలుత కేక్ కట్ చేయాగా అభిమానులు కేక్ తినిపించి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీద ఉన్న అభిమానంతో యువకులు రక్తదానం చేయడం చేశారు.అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు, పాలు, బ్రెడ్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి వ్యక్తికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభిమానులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, దొడ్డ డానియల్ వైస్ చైర్మన్ జానీ, పార్టీ నాయకులు సాంబమూర్తి, చల్లా శ్రీనివాస్, జాఫర్, సూర్యం, ఐజాక్, జాన్సన్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, రాంబాబు, కృష్ణ, పెట్టి కృష్ణ, కిరణ్, సురేందర్, నరసయ్య, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, మహిళలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో నిషేధిత గంజాయి పట్టివేత

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) –** జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎదురుగా భారీ మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని జులూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్,టాస్క్ ఫోర్స్ సిఐ రమాకాంత్,ఎస్ఐ ప్రవీణ్ పట్టుకున్నారు.కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ పోలీస్ స్టేషన్లో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ లతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.పట్టుబడిన గంజాయి, తరలిస్తున్న వ్యక్తుల వివరాలను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ విలేకరులకు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పి వివరాలు తెలుపుతూ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా ఒక కారులో గంజాయి రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంతొ ఎస్సై రాణా ప్రతాప్,కానిస్టేబుల్స్ ప్రసాద్,ఉపేందర్ లతో వాహనాల తనిఖీ నిర్వహించారని,మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఏ పీ 28 సి కే 4500 నెంబర్ గల సిల్వర్ కలర్ ఇన్నోవా కార్ అనుమానంగా కనిపించడంతో తనిఖీ చేయగా అందులో భారీ మొత్తంలో నిషేధిత గంజాయి ఉందని తెలిపారు. కార్‌కు సమాచారం ఇస్తూ వస్తున్న పల్సర్ టి ఎస్ 28 %ఖీ% 6060ను అదుపులోకి తీసుకున్నామన్నారు.గంజాయితో పట్టుబడిన వారిని విచారించగా సీలేరు నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు చెప్పారని తెలిపారు.గంజాయి తరలిస్తున్న దుగ్గంపుడి శివశంకర్ రెడ్డి,సారపాక,బూర్గంపాడు మండలం,కాలిపి నాగేంద్రబాబు, మసీద్ రోడ్డు,సారపాక,బూర్గంపాడ్ మండలం గా వెల్లడించారని తెలిపారు.వారి వద్ద నుంచి 246 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నామని,పట్టుబడిన గంజాయి విలువ మార్కెట్లో సుమారు రూ 87 లక్షలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. దుగ్గంపూడి శివ శంకర్ రెడ్డి పై గతంలో పాల్వంచ, లాతూర్ మహారాష్ట్ర, భద్రాచలం,మలక్ పేట, బూర్గంపాడు, మోతుగూడెం పోలీస్ స్టేషన్ లలో గంజాయి కేసుల్లో జైలు జీవితం గడిపాడని వివరించారు.జైలు జీవితం గడిపినా తన ప్రవర్తన మార్చుకోలేదని ,246 కేజీల గంజాయిను రవాణా చేస్తూ ఆదివారం జూలూరు పాడు పోలీస్ స్టేషన్ ఎదుట తనిఖీల్లో పట్టుబడ్డాడని పేర్కొన్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసామని, వారి వద్ద నుండి సుమారు 246 కేజీల గంజాయి,ఒక ఇన్నోవా కారు, పల్సర్ మోటర్ బైక్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించి గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులో తీసుకున్న ఎస్సై రాణా ప్రతాప్ ను డీఎస్పీ అబ్దుల్ రహమాన్ అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నిషేధిత గంజాయిని రవాణా చేయడం, నిలువ ఉంచడం, సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, గంజాయి అక్రమ రవాణాను సహించబోమని తెలిపారు.యువత నిషేధితగంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, దయానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని చాటుదాం







**ఊరూరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )– కులమతాలకతీతంగా పండుగలకు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ, పరిసర గ్రామాలు, బస్తీల్లో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మంటపాలను సందర్శించి కమిటీలకు, సందర్శకులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం (గణేష్ టెంపుల్)లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని, ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఏటేటా రెట్టింపు ఉత్సాహంతో వేడుకలు జరపడం అభినందనీయమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం మంచి సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మంటపాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, ఎలాంటి అంతరాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూవత కవ్వింపు చర్యలకు పాల్పడకుండా శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమాల్లో కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, మాజీ జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మర్చంట్ అసోసియేషన్ నాయకులు పల్లపోత సాయి, ఈవో రజని, నిర్వాహక కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** కిన్నెరసాని వాగులో గల్లంతైన జారె సాయి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఉప్పుసాక గ్రామంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటనాన్ని అడిగి తెలుసుకున్నారు. జరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఫోన్లో మాట్లాడి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు. అనంతరం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు వాగులు వంకలు దాటకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు) మిట్టగూడెంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు) మిట్టగూడెం లో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు స్పాట్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లు ఖమ్మం ఆర్ సి ఓ నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు (బాలురు) బిఏ ,బి .కామ్ (సిఏ),బి జెడ్ సి ,ఎంబి జెడ్ సి ,ఎంపిసిఎస్ గ్రూపులలో ప్రవేశాలకు ఈనెల 9న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫైనల్ స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు హాజరు కావాలని, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటుగా కులం, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు టిసి, ఆధార్ కార్డు రెండు జతల జిరాక్స్ ప్రతులు, 8 పాస్పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని నేరుగా కళాశాలకు రావలసిందిగా ఆయన తెలియజేశారు.

# సొంత ఖర్చులతో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం జగదాంబ స్వీట్స్ యాజమాన్యం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంబడి జగదాంబ సెంటర్ లోని సైడ్ డ్రైనేజ్ నిర్మాణం లేకపోవడం వల్ల ఆ దారిలో నిత్యం ప్రయాణం చేసే పాఠశాల విద్యార్థులు, చిన్న పిల్లలు, వృద్ధులు,వాహనాలు ప్రమాదవశాత్తు డ్రైన్‌లో పడే అవకాశం ఉండటంతో ఎవరు పట్టించుకోకపోవడంతో ఆ సెంటర్లోని జగదాంబ స్వీట్ షాప్ యజమాని బాబు సింగ్ రాథోడ్ తన సొంత ఖర్చులతో సైడ్ డ్రైన్ నిర్మాణం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు స్వీట్ షాప్ యజమానిని అభినందిస్తూ పంచాయతీ వారు నిర్మాణం చేయవలసిన డ్రైన్ ను ప్రజల చేయించుకోవాల్సిన దుస్థితి వచ్చిందని వాపోతున్నారు.

# కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్‌ని పరామర్శించిన నాగా సీతారాములు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ కాలు ఇటీవల ఫ్రాక్చర్ అయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. టీపీసీసీ సభ్యులు ఆయన్ని కలిసి ఆరోగ్య పరిస్థితి వాకాబు చేశారు. ఆయన వెంట పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, బీసీ నాయకులు బొబ్బిశెట్టి సాంబయ్య, మైనారిటీ నాయకులు ఇమ్మాన్యుయెల్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, భార్గవ్ ఉన్నారు.

## నూతన స్టేజి పనులను ప్రారంభించిన జీఎం జాన్ ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక జెకె కాలనీ సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నూతనంగా నిర్మిస్తున్న స్టేజి పనులను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్టేజి పనులను త్వరతాగతిన పూర్తి చేయాలనీ, నాణ్యత విషయంలో రాజి పడకూడదని సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేసారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ జివి మోహన్ రావు,డిజియం సివిల్ రవి కుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, అధికారులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తిప్పనపల్లి వద్ద రోడ్డు ప్రమాదం ఇరువురికి తీవ్ర గాయాలు







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాన్ని బొలెరో కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివారాల్లోకెళ్తే ఖమ్మం జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన ఇనుముల నాగేశ్వరరావు, ఇనుముల రాము, ఇరువురు వారి ఇంట్లో దేవుని పెట్టుకోవాలని శనివారం చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలోని వాళ్ల చుట్టాల ఇంటికి వచ్చి మేక పిల్లని కొనుక్కొని వెళ్తున్న క్రమంలో తిప్పనపల్లి గ్రామంలో జాతీయ రహదారి దాటుతుండగా అటువైపు నుంచి వేగంగా వస్తున్న సింగరేణి సంస్థకు చెందిన బొలెరో వాహనం బలంగా ఢీ కొట్టింది దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో నాగేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉండటంతో గ్రామస్తులు హుటాహుటిన 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి విచారణ చేపట్టారు.

## ఎలక్ట్రికల్ మోటార్స్ ఈ బైక్స్ నూతన షోరూంని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మ్యూజిక్ మండల పరిధిలో గుట్ట మల్లారంలో సైకం జనార్ధన్ రెడ్డి, జగన్ మోహన్ మురళి గారు,స్థాపించిన,ఏ డి ఎం ఎస్ సైకం బ్రదర్స్ ఇ మోటార్స్ ఈ బైక్స్, నూతన షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి నూతన షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ అధిక ధరల కాలం ఉండడం వలన ఎలక్ట్రికల్ ఆ మోటార్ వాహనాలు ఉపయోగించడం వాహనదారులకు ఖర్చు తగ్గుతుందని, అంతేకాకుండా కాలుష్య నివారణకు తోడ్పడుతుందని మణుగూరు పట్టణంలో ఈ విషయం షోరూం ఏర్పాటు చేసినందుకు యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు అనంతరం షోరూం నిర్వాహకులను ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి 1వ వార్డులో కూలిన ఇల్లు

### పరిశీలించిన వార్డు కౌన్సిలర్ వారా రవి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్థానిక మున్సిపాలిటీ ఒకటో వార్డు నివాసి పెరుగు పుల్లమ్మ ఇల్లు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ వారా రవి వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించి ప్రభుత్వంతో ఆర్థిక సహాయం అందిస్తామని బాధితురాలికి చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు తాసిల్దార్ రవి కి, కమిషనర్ కు ఈ విషయం తెలియజేశారు. బాధితురాలకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందజేస్తామని వారు చెప్పారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి





### సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భారత్ దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధిలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన పలు మండపాలను సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా కునంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి పలువురికి ఆదర్శంగా నిలవాలని, పోలీసు, రెవిన్యూ శాఖల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలకు హాజరైన కూనంనేని నీ కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారటి ప్రసాద్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, కోరే కృష్ణ, జకరయ్య, ఎస్కే లాల్ పాషా, విజయ్ వేములపల్లి రాజశేఖర్, ఎరుకుల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, శెట్టి చేరాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

### వరద బాధితులకు అండగ ఉంటాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు రైతులకు భరోసా నిచ్చారు. పాల్వంచ ప్రెస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామన్నారు. ఫీల్డ్ విజిట్ చేసి పంట నష్టంపై వివరాలు సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పాపాన పోలేదని, కాని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు, ఒక్కో ఎకరాకు రూ 10 వేల చొప్పున నష్టపరిహారం అందజేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి వివరాలు సమర్పించాలన్నారు.

**శాశ్వత పరిష్కారం చూపుతాం**

వరద ప్రభావిత ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి పునఃరావాసం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, దృష్టికి, ఈ విషయాన్ని తీసుకెళ్లి స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ లతో మాట్లాడి ప్రభుత్వ స్థలం ఇప్పించడంతో పాటు రూ 5 లక్షలు ఇందిరమ్మ పథకం కింద ఇప్పిస్తామని, ఎస్సీ, ఎస్టీలకు అయితే రూ 6 లక్షలు ఇప్పిస్తామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిపొంగుతున్న నదులు, వాగులు దాటే ప్రయత్నం చేయెద్దన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్వంచన పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎస్టీ సెల్ నాయకులు బట్టు మురళి, బీసీ నాయకులు బొబ్బిశెట్టి సాంబయ్య, మైనారిటీ నాయకులు ఇమ్మాన్యూయెల్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, భార్గవ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగిని సింగభూపాలెం ప్రాజెక్టుని పరిశీలించిన సిపిఎం నాయకులు



**సుజాతనగర్, సూర్య(మేజర్న్యూస్) –** సింగభూపాలెం ప్రాజెక్టు అధికారుల ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాసిరకం నిర్మాణం చేపట్టడం వలన గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా సింగభూపాలెం ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 2016లో గత ప్రభుత్వం రూ 20 కోట్లు కేటాయించినప్పటికీ ప్రాజెక్టు గురైన దగ్గర ప్రొటెక్షన్ వాల్ నిర్మించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నాసిరకం లేకుండా పటిష్ట నిర్మాణం చేయాలని సిపిఎం నాయకత్వంలో గత అనేకసార్లు అధికారులకు చెప్పినప్పటికీ సింగభూపాలెం ప్రాజెక్టు చెరువు కట్ట కృంగింది. ప్రాజెక్టు కుంకుబాటు గురైన చోట గండి ఏర్పడితే ప్రాజెక్టులో ఉన్న నీళ్ళని బయటకు వరదల వచ్చి వేపల గడ్డ నరసింహ సాగరు బృందావనం భావ క్యాంపు గ్రామాలు జల సమాధి అవకాశం ఉందని తక్షణమే అధికారులు వచ్చి కుంగిన చోట మరమ్మత్తులు నిర్వహించోట పటిష్ట నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, నర్రా శివరామకృష్ణ, కాట్రాల తిరుపతిరావు, కొండె కృష్ణ, నల్లగోపు పుల్లయ్య, బచ్చలకూర శ్రీనివాసరావు,ఉడుగుల శ్రీకాంత్, చల్లా ఏడుకొండలు, సిపిఎం సీనియర్ నాయకులు చింతాల శ్రీను, సట్టు తిరుపాలు, వీర్ల ముత్తయ్య, కుంచం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 09 సెప్టెంబర్ 2024

# యాజమాన్య నిర్లక్ష్యానికి వృద్ధురాలు బలి

**- విద్యుత్ షాక్ గురై వాచ్మెన్ భార్యమృతి.**

**- లంక సాగర్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో ఘటన**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మొక్కజొన్న ఫ్యాక్టరీ యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి వృద్ధురాలు బలయింది. విద్యుత్ ఘాతకానికి గురై కోటగిరి సత్యవతి(70) మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెనుబల్లి మండలం లంక సాగర్ గ్రామ శివారులో అల్ట్రా సీడ్స్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (మొక్కజొన్న )ఫ్యాక్టరీలో వృద్ధ దంపతులు వాచ్ మెన్ గా పని చేస్తూ నివాసముంటున్నారు. బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన కోటగిరి సత్యనారాయణ లంక సాగర్ గ్రామం పరిధిలోని మొక్కజొన్న ఫ్యాక్టరీలో వాచ్మెన్ గా పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాడు. వాచ్మెన్ సత్యనారాయణ భార్య సత్యవతి ఫ్యాక్టరీ ఆవరణంలో కేటాయించిన ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఉదయం ఇంటి పనులు చేసుకుంటూ ఇనప పైపులతో రేకులు అమర్చిన వసార కి విద్యుత్ ప్రవహించి వసారా ఇనప పైపుని వృద్ధురాలు ముట్టుకోవడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. వారం నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం సరైన వసతులు పాటించకుండా విద్యుత్ సంబంధించిన విద్యుత్ తీగలు అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడం, సరైన ప్రమాణాలు పాటించకపోవడం వంటి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే నిండు ప్రాణం బలైందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా రేకులకు విద్యుత్ ప్రసరించడంతో యాజమాన్యానికి తెలియపరిచారని అయిన వారు పట్టించకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుమారుడు ఫిర్యాదుతో ఎస్సీ కే వెంకటేష్ విచారణ చేపట్టారు. వృద్ధురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు కుమారుడు ఫిర్యాదుతో ఎసై కే. వెంకటేష్ విచారణ చేపట్టారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో వినాయక చవితి సందర్భంగా పలు గ్రామాల్లో పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. పెనుబల్లి మండలంలో నాయకుల గూడెం, కొత్త కారాయి గూడెం, పాత కారయి గూడెం, కుప్పెనకుంట రామాలయం, అంకమ్మ తల్లి, దేవాలయం,గుట్టపాడు రామాలయం,పెనుబల్లి %దీజ% కాలనీ..గ్రామాల్లో వినాయక చవితి సంధర్భంగా.. గణ నాధుడి విగ్రహాల వద్ద గణ నాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుబల్లు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ ఆనంద్ బాబు, భాగం నిరజా ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల

**- కల్లూరు టు చెన్నూరు గ్రామాలలో వరద బాధితులకు బట్టల సేకరణ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్**

**- చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ సేవలు అభినందనీయం**

**- దంతాల సేవలను గుర్తించి హర్షం వ్యక్తం చేస్తున్న చెన్నూరు గ్రామ ప్రజలు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 8 :**

మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల భారీ వర్షాల కారణంగా ఖమ్మం నడిబొడ్డున గల మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోసం చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ పడుతున్న ఉదారత ప్రజలను ఆకర్షింప చేస్తుంది. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేయవలసిన కర్తవ్యాన్ని చేస్తూ, సమాజ సేవే తను లక్ష్యంగా భావించిన సుధాకర్ ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోసం ఆదివారం మండల పరిధి చెన్నూరు ,కల్లూరు పట్టణంలో టు వీల్లర్ బైక్ , బైక్ కు ఒక చిన్నపాటి మైకును అమర్చి ఆ మైకు ద్వారా వినూత్న ప్రచారాన్ని చేస్తూ, వరద బాధితుల కోసం ప్రతి ఒక్కరిని సహాయం ఆడుగుతూ, అట్టి వచ్చిన సహాయాన్ని వరద బాధితుల కోసం శ్రమిస్తున్న సుధాకర్ ఉదాంతమిది. చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కల్లూరు టు చెన్నూరు గ్రామాలలో బట్టల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆదివారం దాదాపు 210, చీరలను, 230 ప్యాంట్లను 220 షర్టులను ,చిన్న పిల్లలు బట్టలు 180 ,వరకు వారు సేకరణ జరిపినట్లు ,వీటిని ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోసం పంపింప బోతున్నట్లు సుధాకర్ మీడియాతో తెలిపారు. అందులో భాగంగా ఏ సమస్య అయినా నా సమస్యే అంటూ,ఒకవైపు విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధిస్తూ ,మరోవైపు ప్రజలు సమస్యలపై మైక్ ద్వారా వినూత్నమైన ప్రచారాన్ని చేస్తూ ,ప్రతి ఒక్కరికి నోటిలో నాలుక లాగా ఉండటం విశేషం. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న తరుణంలో ఎవరు బాధ్యతలు వారు తీర్చుకోవటమే ఎక్కువగా అనుకునే ఈ రోజుల్లో ఒక ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా అటు విధులు నిర్వహిస్తూ, మరో వైపు ప్రజల సమస్యలపై స్పందిస్తూ,మండలమే కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా ఆయన సేవలు అమోఘమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెన్నూరు



గ్రామంలో జన్మించిన సుధాకర్ అదే గ్రామంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించడం విశేషం. గ్రామంలో ప్రతి ఒక్కరే కాకుండ పలు రాజకీయ పార్టీల నాయకులు సుధాకర్ సేవలు అమోఘమని సుధాకర్ సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించి సుధాకర్ చేస్తున్న ఇటువంటి మంచి సేవలను వారు ప్రతి ఒక్కరు కొనియాడు తున్నారు. ఏది ఏమైనా సుధాకర్ సేవలు అమోఘమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం సహాయకులు కోడిసాన విజయ కుమార్, ఇమ్మడి చిన వీరభద్రరావు పాల్గొని బట్టలు సేకరిం చుట్పుకు సహకరించారు., బట్టలను ఇమ్మడి చిన వీరభద్ర రావు, ఉదయ లక్ష్మీ, నాళ్ళ శ్రీనివాసరావు,రమదేవి , దిగుమర్తి శిరీష, శ్రీను, చారుగుండ్ల మురళీ కృష్ణ, శ్రీదేవి వేంకటేశ్వర క్లాత్ షో రూం,(కొత్త బట్టలు దాత) ,నాళ్ళ నరసింహారావు, సుభద్ర,, కొడి సాన విజయ కుమార్, కొడవాటి పుల్లారావు,అంజలి, ఏలూరి రమ్య పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్లది సరైన జోడి

**- బీసీ నేతకు టీపీసీసీ పగ్గాలు**

**-హర్షం వ్యక్తం చేసిన పెనుబల్లి మండల కాంగ్రెస్ నేతలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ నేత మహేష్ కుమార్ గౌడ్ కి టిపిసిసి పగ్గాలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పెనుబల్లి మండలం విఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కర్గే, రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... వెనుకబడిన వర్గానికి చెందిన నేతకు టీసీసీ అధ్యక్ష పదవి దక్కడం సంతోషకరమని అన్నారు. అనుభవంతో పాటు కాంగ్రెస్ పార్టీ కి విధేయుడు మహేష్ కుమార్ గౌడ్ అని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వం, పార్టీ వ్యవహారాలకు సీఎం రేవంత్ రెడ్డి, ముఖేష్ గౌడ్ సరైన జోడి గా అభివర్ణించారు. పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విభేదాలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు అండగా నిలబడాలని వారి అడుగుజాడల్లో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ పట్ల రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ ల ఆదేశాలు అనుసరిస్తూ రాబోవు ఎన్నికల్లో ఒకటిగా పనిచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, రాజబోయిన కోటేశ్వరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్న స్వామి, గూడూరు మాధవ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, బానోతు రాధాకృష్ణ, మేక తొట్టి కాంతయ్య, బాపిరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఈడా కమలాకర్, శీలం వెంకటేష్ రెడ్డి, గాదె శ్రీను, పసుమర్తి విశ్వనాథ్,గద్దె శ్రీను, రామ క్రిష్ణ రెడ్డి, గోగినేని రమేష్, షేక్ బాషా, పిల్లి నవజీవన్, బల్లి కాసులు, దొంతు మాధవరావు, వంగా దామోదర్, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కూలిన

# పత్తి మొక్క చూపిస్తున్న బీద రైతు వినుకొండ శ్రీనివాసరావు

**– తాళ్లూరు వెంకటాపురంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి పైరు**

**– అకాల వర్షంతో పత్తి మిర్చి పంటలకు అపార నష్టం, –నేల వాలిన పూత,పిందే, –దిగాలు పడ్డ రైతన్నలు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 8 :**

తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా గత వారం రోజుల క్రితం నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు కల్లూరు మండలంలో పూత పిందె దశలో ఉన్న పత్తి సాగులో ఉన్న మిరప పైర్లకు అపార నష్టం వాటిల్లింది . దీంతో ఈ ప్రాంతానికి చెందిన బాదిత రైతులు దిగాలు పడ్డారు. గత జూలైలో పత్తి పైరును సాగు చేయగా మిరప పైరును సాగు చేసి ఇప్పటికే నెల రోజులకు పైగా గడిచింది. పత్తి సాగుకు గాను ఎకరాకు రూ ,20 వేలకు పైగా పెట్టుబడులు పెట్టారు. మిరపుకు గాను ఎకరాకు రూ, 40 వేలకు పైగా పెట్టుబడులయినాయి. మిరప పైరు అధిక వర్షాలతో వరద నీరు చేరి మొక్కలో వేర్ల వ్యవస్థ పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది . దీనికి వేరు కుళ్ళు కూడా సోకింది .దీంతో పంట దిగుబడిపై నిరాశక్తత వ్యక్తం చేస్తున్నారు .ఇక పత్తి పైరును గమనిస్తే అధిక వర్షాలకు మొక్కకు కాసిన పూత పిందే రాలటమే కాక మొక్క కుళ్ళి ఎర్రబడి పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు . ఇలా కల్లూరు మండలంలో ద్వారకాబంజరు, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, తెల్లగవరం ,మర్లపాడు, పోచారం, తదితర గ్రామాల్లో పై విధంగా పత్తి మిరప పైర్లకు తీవ్రంగా నష్టం జరిగింది. వానాకాలం సీజన్లో సాగు చేసిన పత్తి సాగుకు పూర్తిస్థాయిలో పెట్టుబడులు పెట్టారు .ఇప్పటికే పత్తికి 70% నష్టం వాటిల్లిందన్నారు. మిర్చి పైరుకు మాత్రం 50% నష్టం వాటిల్లిందని బాదిత రైతులు వినుకొండ శ్రీనివాసరావు,





మందడపు మురళి వాపోయారు. ఇలాగే మరికొద్ది రోజులు వర్షాలు కురిస్తే పత్తి మిరప పంటలకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లి కుళ్లిన మొక్కలను తొలగించి మలివిడతగా దుక్కులు దున్ని ఆరుతడి పంటలను మరో దఫాగా సాగు చేయాల్సి వస్తుందని బాధిత రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి మిరప పైర్ల సాళ్ళ లో విపరీతంగా వరదనీరు చేరిందని వాటిని పైర్ల సాళ్ల నుంచి బయటకు పంపడం సాధ్యప డవని పరిస్థితిగా రైతులు చెబుతున్నారు. మండలంలో పత్తి మిరప కలిపి సుమారు 10 వేల కు పైగా ఎకరాల్లో ఈ ప్రాంత రైతులు సాగు చేస్తున్నరని సమాచారం.

**పత్తి పంట నష్టం పై రైతులను ఆదుకోవాలి :**

పత్తి మిరప పైర్లకు అపార నష్టం వాటిల్లి నందున వ్యవసాయ శాఖ తరపున పంట నష్టం చర్యలు చేపట్టాలని, బాధిత రైతులు వినుకొండ శ్రీనివాసరావు మందడపు మురళీ ప్రభుత్వాన్ని కోరారు .ఇప్పటికే కల్లూరు మండలంలో 70% పైగా పత్తి నష్టం జరిగిందన్నారు .మిరప పైర్లలో మాత్రం మొక్కలు కుళ్ళి ఎర్రబడి పోయాయని రైతులు చెబుతున్నారు . ప్రభుత్వం తరపున పై విధంగా మిరప పత్తి పైర్లకు జరిగిన నష్టం పై సమగ్ర సర్వే చేసి తగిన మేరకు పరిహారం అందించి ఆదుకోవాలని వినుకొండ శ్రీనివాసరావు మురళీ కోరుతున్నారు.

# సత్తెనపల్లి రామకృష్ణ ఆశయ సాధనకు పోరాటాలు - సిపిఎం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ ఆశయాల సాధనకై ఉద్యమిస్తామని చలమాల విట్టల్ రావు సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠ్రావు అన్నారు. కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ 24వ వర్ధంతి సభ, లంక సాగర్ గ్రామంలో కామ్రేడ్ కండే సత్యం అధ్యక్షతన నిర్వహించారు. సత్తెనపల్లి రామ కృష్ణ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సుదీర్ఘంగా సాగిన పోరాటంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టిన తరుణంలో పోలీస్ లాఠీచార్జి కాల్పులు జరిపిన ఘటనపై ఘటనలో కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, అసువులు బాసారని గుర్తు చేశారు. సత్తెనపల్లి రామకృష్ణ ఆశయాలు ముందుకు తీసుకుపోతామని, ఆయన మరణం వృధా కాదని, పాలకులపై కార్మిక హక్కుల కోసం, శ్రమజీవుల జీవనం కోసం సాగే పోరాటాల్లో సిపిఎం ముందు పీఠం ఉంటుందని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతిరావు మాట్లాడుతూ, సత్తెనపల్లి రామకృష్ణ విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ సాగిన ఉద్యమంలో అమరు డయ్యాడని ఆయన త్యాగాన్ని వృధా కానీయమని అన్నారు. పెనుబల్లి మండలంలో రానున్న కాలంలో ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, ప్రజా సంఘాల నాయ కులు తడికమళ్ళ చిరంజీవి, హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, బరిగుల గోపి, కంటే ముత్తయ్య, గోళ్ళ పద్మప్రియ, కండే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లుకూలిన బాధితులకు గౌసుద్దీన్ ఆర్థిక సాయం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్8) మండల కేంద్రంలోని భరత్‌నగర్ కాలనీ వర్షాలకు ఇల్లుకూలిన బాధితుడుకు బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ ఆదివారం ఆర్థిక సాయం చేశారు. వారంరోజులుగా ఎడతెరిపి లెని వర్షాలతో మట్టిగోడలు కూలి చలివేంద్రం లక్ష్మినారాయణ కుటుంబం ఇబ్బందులు పడుతుంది.విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ తన దాతృత్వాన్ని చాటుతూ రూ.3వేల నగదు బాధిత కుటుంబానికి అందజేశారు.తుఫాన్‌తో కూలి పనులు లేని దశలో పేదలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని 30 మంది పేదలకు గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను అందజేశారు. నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న గౌసుద్దీన్ సేవలను రాజకీయాలకు అతీతంగా ప్రశంసిస్తున్నారు. ఈకార్యక్రమంలో



ఖలిలూల్లాఖాన్, చెవుల అనిల్‌కమార్,ఉదయ్,నరేష్, అబ్దుల్ వాయబ్. కాంతయ్య,సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీకి డిజె సౌండ్ సిస్టం వితరణ

**– అందించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా కోటేశ్వరరావు బీసీ కాలనీ వాసులకు డిజె సౌండ్ సిస్టంని వితరణగా అందించారు. వినాయక చవితి, అయ్యప్ప స్వామి, బతుకమ్మ వేడుకలకు నిర్వహించుకోవడానికి సౌండ్ సిస్టం ని గతంలో కాలనీ వాసులు కోరడంతో ఇచ్చిన మాటకు బొర్రా కోటేశ్వరావు తన సొంత నిధులతో రూ. 70 వేలు విలువచేసే డిజె సౌండ్ సిస్టం ని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ చేతుల మీదుగా బీసీ కాలనీ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారు

**– జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్**









**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 8:**

మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తు న్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వోడ్డు, జూబ్లీక్లబ్, రజబ్‌అలీ పార్క్ ఏరియా, జూబ్లీ పురా, మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి, బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూ లేని విధంగా జూబ్లీ క్లబ్ వరకు రావడానికి గల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృషించిందని, పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు, రోడ్డులు, సైడ్ కాలువలు, విద్యుత్ లైన్ లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతోతక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతు న్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బందికి మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జర్వం, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ తదితరులు ఉన్నారు.

# వరద ముంపు బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

## – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్








**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ముంపు బాధితులందరికి ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, బైపాస్ రోడ్ లోని రామ్ లీల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, జలగంనగర్ లోని మున్నేరు వరద ప్రదేశాలలో కొనసాగుతున్న సహాయక పనులను పర్యవేక్షించారు. వర్షం బీభత్సం కు బురదమైన కాలనీలలో అధికారులతో కలిసి పరిశీలించారు. జలగంనగర్ లోని ఎంపిడివో కార్యాలయం, స్థానిక ప్రభుత్వ పాఠశాల వరద ముంపుతో బురదమైన గదులు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, అనుకోని ప్రకృతి వైపరీత్యాల వల్ల ఊహించని పరిణామాలు జరిగాయని, ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు పరిస్థితి ని చక్కదిద్దానికి చర్యలు తీసుకుందని, ధైర్యం కల్పించారు. రానున్న రెండురోజులు వర్షసూచన ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వరద ప్రాంతాలలో పూర్వ పరిస్థితిని తెచ్చేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేస్తున్నామన్నారు. వరద ప్రభావం లేని వేర్వేరు గ్రామాల నుంచి రప్పించిన పారిశుధ్య సిబ్బంది సహాయక పనులలో పాల్గొంటున్నారని తెలిపారు. ఒకవైపు వర్షం అప్పుడప్పుడు పడుతున్న పారిశుధ్య కార్మికులు తమ విధుల్లో నిమగ్నమయి పనులు చేస్తున్నారని తెలిపారు. డోజర్ల ద్వారా రోడ్లపై పేరుకుపోయిన బురదను శుభ్రపరచడం, ట్యాంకర్ల ద్వారా నీళ్లు జల్లడం, అంటువ్యాధులు వ్యాపించ కుండా బ్లీచింగ్ పౌడర్, దోమల నియంత్రణకు ఫాగింగ్ లాంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. మున్నేరు వరదలతో ఉపశమనం కలుగుతున్న ప్రాంతాలలో నిత్యవసర సరుకులు, దుప్పట్లు, త్రాగునీరు సరఫరా అందిస్తున్నమని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇళ్లకు కొత్త విద్యుత్ మీటర్ల లను అమరుస్తున్నామని అన్నారు. అంతకుముందు నాయుడుపేటలోని రా మ్ లీలా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన వరద పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. వరద ముంపుతో నిరాశ్ర యులైన వారితో కలెక్టర్ ముచ్చటించారు. రుచికరమైన బోజనం, శుద్దమైన మంచినీరు, ఉదయం అల్పాహారం, టీ అందిస్తున్నది అడిగి తెలు సుకున్నారు. మీకు కావాలసిన సౌకర్యాలు ఉన్నాయా అని వాకాబు చేశ ారు. వరద బాధితులు కల్పించిన వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. భాదితులు పూర్తిస్థాయిలో కొలుకునే వరకు పునరావాస కేంద్రాలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి లత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ కుమార్, ఎంఇఓ లు శ్రీనివాసరావు, శ్యాంసన్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మున్నేరు వరద ముంపు బాధితుల పేద కుటుంబాల విద్యార్థులకు రెవిన్యూ శాఖ ఉద్యోగుల చేయూత








**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, మున్నేరు వరద ముంపు ప్రాంతంలో తీవ్రంగా నష్టపోయిన పేద కుటుంబాల విద్యార్ధలకు, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న ముంపు బాధిత విద్యార్థులందికి జిల్లా రెవిన్యూ శాఖ ఉద్యోగులు చేయూత నందించారు. ఎటువంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని ముందుండి నడిపించే రెవిన్యూ ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా మానవత్వాన్ని ప్రదర్శించారు.

ఖమ్మం జిల్లా తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) తరపున జిల్లా లోని రెవిన్యూ ఉద్యోగుల సహకారంతో 10,000 నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను నిరాశ్రయ కుటుంబాల లోని విద్యార్థులకు అందజేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి శనివారం ఖమ్మం మునిసిపల్ కార్యాలయం వద్ద అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నిత్యావసరాలు ప్రభుత్వం నుండే కాకుండా కొందరు దాతలు కూడా అందిస్తూ ఉండగా, పుస్తకాలు మొత్తం నీటిలో నానిపోయిన విద్యార్థుల బాధలు గుర్తించి అలాంటి విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు అందించాలనే రెవిన్యూ ఉద్యోగుల వినూత్న ఆలోచనను ప్రశంసించారు. ట్రెస జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ఎటువంటి ప్రకృతి విపత్తు వచ్చినా యంత్రాంగాన్ని ముందుండి నడిపేది రెవిన్యూ శాఖ అని, ఇంత పెద్ద విపత్తులో జిల్లాలోని రెవిన్యూ యంత్రాంగం మొత్తం ఫీల్డ్ లెవెల్ లో అద్భుతంగా పని చేశారని తెలిపారు. దానితో పాటుగా తమ పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని సహకరించిన రెవిన్యూ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు. అంతే కాకుండా వరదల వల్ల తీవ్రంగా నష్ట పోయిన రెవిన్యూ శాఖ లోని (5) గురు అవుట్ సోర్సింగ్ /కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొంత ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా విద్యా శాఖాధికారి సోమ శేఖర్ శర్మ , తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, కార్యదర్శి డి. పుల్లయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర ట్రెజరర్ బి. వెంకటేశ్వర్లు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, నేలకొండపల్లి తహసీల్దార్ ఇమ్రాన్, ఏఎంఓ రాజశేఖర్, ట్రెసా భాద్యులు రహీం, వహీద్, నర్సింహారావు, రమేష్ , మెచ్చు వెంకటేశ్వర్లు, రవి, ప్రవీణ్, వివిధ మండలాల నుండి వచ్చిన రెవిన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 8:**
భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సోమవారం) జిల్లా, మండల స్థాయిల్లో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, కలెక్టరేట్ కు గాని, మండల తహసీల్దార్ కార్యాలయాలకురావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# వరద ముంపు ప్రాంతాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యధాస్థితికి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ, పోలేపల్లి, తనగంపాడు, కస్నాతండా, తీర్థాల గ్రామాల్లోని పలు ప్రాంతాలు భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయాయని ఆయన అన్నారు. 65 మంది పంచాయతీ కార్యదర్శులను ముంపు ప్రాంతాలకు కేటాయించామన్నారు. పంచాయతీ కార్యదర్శులను వారికి కేటాయించిన ప్రాంతంలోనే నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సేవలకై ఆదేశాలి చామన్నారు. 195 మంది పారిశుద్ధ్య కార్మికులు, అదనంగా 327 మంది ప్రయివేటు, ఇతర కార్మికులను సేవలకు ఏర్పాటుచేసామన్నారు. 62 ట్రాక్టర్లు, 36 ట్రాక్టర్ ట్యాంకర్లు, 31జేసిబిలు, 31 డోజర్లు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులకు వినియోగించినట్లు ఆయన తెలిపారు. వ్యర్థాల తొలగింపు, దోమల నియంత్రణ కు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ చల్లడం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నష్ట అంచనాలకు టీముల ఏర్పాటుచేసి, సర్వే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన అన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుచేసి, ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా కేం ద్రాలకు తరలింపు, పునరావాస కేంద్రాల్లో టిఫిన్, భోజనాలు, శుద్ధమైన త్రాగునీరు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి బాధితులకు సేవలు అందిస్తున్నట్లు ఆయన. ఇండ్ల వద్ద సాధారణ పరిస్థితులు ఏర్పడు వరకు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందవచ్చున్నారు. ముంపు బాధితులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.






# వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనకాడం






మొదటి పేజీ తరువాయి

తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాలను పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని,ముంపుతో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు.వాగుల నుంచి వంకల నుంచి ఉద్ధతంగా ప్రవహిస్తున్న నీటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్న తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మతికేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు.వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధిర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు ఉధృతంగా పొంగి రోడ్లపైకి రెండు అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్న నీళ్ళలో ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతిచెందిన మధిర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలు ఫణంగా పెట్టి విద్యుత్ మరమ్మత్తులు



## విద్యుత్ అధికారులకు మండల ప్రజలు ప్రశంసలు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఓ వైపు ఎడతెరపిలేని జోరు వానలు మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయం, కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన పరిస్థితి, వర్షంతో పాటు ఈదురు గాలులు బలంగా వీయడంతో చెట్లు విరిగి కరెంటు తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. అయినా కూడా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో చంద్రుగొండ విద్యుత్ శాఖ అధికారులు కృషి అమోఘం. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలోని ప్రాజెక్టులో ఉన్న కరెంటు పోలు 33 కేవీ స్టాండ్ బై లైన్ లో పిన్ ఇన్సూ లేటర్ శుక్రవారం సాయంత్రం పాడైపోయింది. దీంతో మండలంలో కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదే సమయంలో జోరు వాన, ఈదురు గాలులు, ఇరవై అడుగుల మేర ప్రాజెక్టులో నీరు ఉండి క్లిష్ట పరిస్థితి నెలకొంది. అయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడ భయపడకుండా విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి ఓ తాత్కాలిక తెప్పపై ప్రాజెక్టు లోకి వెళ్లి కరెంట్ స్తంభాలు ఎక్కి విద్యుత్ మరమ్మత్తులు చేశారు.



భారీ వర్షాల సమయంలో రాత్రిపూట విద్యుత్ సరఫరా ఆగిపోకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతోనే మా ప్రాణాలు లెక్కచేయకుండా తమ విధులను నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. తమ కోసం వారి ప్రాణాలను బలంగా పెట్టి విధులను నిర్వహించిన విద్యుత్ ఉద్యోగులు ఏఈ ఎంఎల్ నరసింహారావు, సబ్ ఇంజనీర్ రత్నకుమార్, లైన్మెన్ సతీష్, అసిస్టెంట్ లైన్మెన్ జీవన్, హెల్పర్స్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, నవీన్, ను మండల ప్రజలు సలాం కొట్టారు.



# సింగరేణి కాంట్రాక్టు లాభాల బోనస్ చెల్లించాలి

## జడ సీతారామయ్య,తోడేటి నాగేశ్వరరావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ ను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జె. సీతారామయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన రెండు సంఘాల జాయింట్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఎడల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ పాటు హెచ్చిసి వేతనాలను అమలు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 20 వరకు నిర్వహించే ప్రచార ఆందోళన కార్యక్రమంలో,19న ఖమ్మంలో జరుగు ప్రాంతీయ సదస్సును 30న హైదరాబాదులో నిర్వహించే మహా ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర నాయకులు చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్. సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి. రాసుద్దీన్,రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆదెర్ల అంజయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# మడత ఇంట్లో గణేశుని పూజలు

## సాంప్రదాయ సిద్ధంగా పూజలు జరిపిన మడత వెంకట్ గౌడ్ రమ దంపతులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** వినాయక చవితి సందర్భంగా ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులు హైదరాబాదులోని నివాస గృహంలో గణేశుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుని విగ్రహానికి 18 రకాల పత్రాలతో పవిత్ర పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఇల్లందు పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా జీవించాలని మడత దంపతులు ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నారు.

# వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన స్థానిక స్టేషన్ బస్తి నెంబర్ 2 బస్తి నిర్వాసితులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా అకాల వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, హరిహర క్షేత్రం పాలకవర్గం అధ్యక్షులు గందే సదానందం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డదానియల్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చెల్లా శ్రీనివాసరావు, మండల రాము, సురేందర్, కిన్నెర నరసయ్య, రాంబాబు, బాబా, సాల్మన్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాకాసి తండా వరద బాధితుల డే స్టినీ ఫౌండేషన్ కిషన్ లాల్ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–
ఇటీవల కురిసిన భారీ వర్షా లకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన గ్రామ స్తులకు డే స్టనీ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ సోనో రాజ్ పుత్ ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకుల కిట్లును అందజేశారు ఈ సందర్భంగా డేస్టి నీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ సోనో రాజ్ పుత్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకున్న డే స్టినీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ వారి ఆధ్వర్యంలో రాకాసి తండాలో 49 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఇంకా ఆ తండా వారికి దుస్తులు నిత్యవసర సరుకులు అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి వి. రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, లక్ష్మణ్ నాయక్ నవీన్ నాయక్ తరుణ్ ఆర్ ఐ వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## బక్కి రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కునంనేని......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:–
మండల పరిధిలోని కొమా ట్ల గూడెం గ్రామానికి చెం దిన సిపిఐ మండల సీని యర్ నాయకులు కామ్రేడ్ అవులూరి బక్కిరెడ్డి (67) నిన్న సాయంత్రం గుండెపోటుతో మృతి చెందినారు వారి భౌతికకాయానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా సిపిఐ నాయకులు రవీంద్రబాబు మల్లికార్జున్ గోపాల రావు వెంకట నరసయ్య సీతారామరెడ్డి రామిరెడ్డి జానకిరాములు ఆది బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య పాపిని రంగయ్య చట్ల సురేష్ కాంగ్రెస్ నాయకులు బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## ముదిగొండ నూతన తహశీల్దార్ సునీత ఎల్జిబెత్ బాధ్యతల స్వీకరణ



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–
ముదిగొండ మండల తహసీల్దార్‌గా సునీత ఎల్జిబెత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా భద్రాద్రి జిల్లా డిప్యూటీ తహశీల్దార్ బాధ్యతలు నిర్వహించి ప్రమోషన్ పై ముదిగొండ మండల తహశీల్దార్ గా సునిత ఎల్జిబెత్ వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# తుపాన్‌కి కూలిన నాగులవంచ బండి రేగు బ్రిడ్జి

## –జలదిగ్బంధంలో రైల్వే కాలనీ ప్రజలు

చింతకాని సూర్య మేజర్ న్యూస్:–
చింతకాని మండలంలో నాగులవంచ రైల్వే కాలనీ పేరు తెలియని వారు ఈ ప్రాంతంలో ఉండరనటం లో అతి శయోక్తి లేదు! నైజాం కాలం నుండి ఇక్కడ నుండి అనేక ప్రాంతాలకు రాకపోకలు ఉండేవి. ముఖ్యంగా రైల్వే స్టేషన్ ఉండటం ఈ ప్రాంతం యొక్క ప్రత్యేకత. ఈ ప్రాంతంలో రోడ్డు మార్గాలు లేని సమయంలో చిన్నమండవ, సీతంపేట, నాగులవంచ, తిమ్మినేనిపాలెం, రేపల్లె వాడ, తిరుమలపురం, పాతర్లపాడు, రామాపురం, గార్లపాడు, ప్రొద్దుటూరు, లక్ష్మీపురం గోవింద పురం గ్రామాల ప్రజలు ఈ నాగులవంచ రైల్వే స్టేషన్ కు చేరుకుని రైలు మార్గం ద్వారా ప్రయాణించేవారు. ఇంతటి చరిత్ర కలిగిన ఈ ప్రాంతం2019 వరకు నాగులవంచ ఉమ్మడి గ్రామ పంచాయతీలో ఒక భాగంగా ఉండేది. సుమారు 1,200 జనాభా కలిగి 800 మందిఓటర్ లతో 2019 తర్వాత రైల్వే కాలనీ నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు అయింది. ఇక్కడ ఎక్కువగా దళితులు, వెనుకబడిన వర్గాలు ప్రజలే ఎక్కువ గా నివసిస్తున్నారు.రైల్వే కాలనీ చిన్న గ్రామపంచాయతీ కావడంతో ఏ చిన్న పని ఉన్నా కానీ తరచూ నాగులంచ గ్రామానికి వెళ్ళాల్సిన పరిస్థితి.ఇక్కడ నుండి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో నాగులవంచ గ్రామపంచాయతీ తో పాటు బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారి ఉంటుంది. పాతర్లపాడు, రామాపురం, గార్లపాడు,



గోవిందపురం, లక్ష్మీపురం గ్రామాల ప్రజలు వయా నాగులవంచ రైల్వే కాలనీ మీదుగా బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారి కి చేరుకుంటారు.తుపాన్ వలన పాతర్లపాడు, నాగులవంచ రెడ్డి చెరువు, మామిళ్ల చెరువు, రామాపురం చెరువులు అలుగులు పడటం తో రైల్వే కాలనీ నాగులవంచ గ్రామాల మధ్య గల బ్రిడ్జి కూలింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన బండి రేవు బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క యుద్ధప్రాతిపదికన నిధులు మాంజూరి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రాకాసి తండా వరద నిర్వాసితులకు అండగా నిలిచిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–
తిరుమలాయ పాలెం మండలం రాకాసి తండాలో 70 కుటుంబాల వారు అకాల వర్షాల కారణంగా ఆకేరు వరద ప్రభావానికి గురై సర్వం కోల్పోయారు ప్రభుత్వ అధికారులు ఎలాంటి ప్రాణహాని జరగకుండా అట్టి నిర్వాసితులను సురక్షిత ప్రాంతమైన జల్లేపల్లి గ్రామానికి తరలించినారు గత పది రోజులుగా వారికి కావలసిన ఆహార అవసరాలు ప్రభుత్వ అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు బహుజనభ్యుదయ సంఘాలు వారికి ఆహార పదార్థాలు అందిస్తున్నారు అందులో భాగంగానే ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి విషయంలో మాల మహానాడు జిల్లా కమిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో అనేక అభ్యుదయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నాం అని ఈ సందర్భంగా అన్నారు అందులో భాగంగానే ఈరోజు రాకాసి తండా నిర్వాసితులకు భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో అండగుంటామని తెలియజేసినారు ప్రముఖ హైకోర్టు న్యాయవాది పళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ రాకాసి తండా కుటుంబాలకు అండగా ఉంటామని అందుకనే ఈరోజు భోజన వసతి కల్పించామని ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలని మీకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మూటపోతుల బాబురావు మాట్లాడుతూ పకృతి పరంగా ఏర్పడే ఈ దుర్ఘటనలను నేటి సమాజం



మానవతా దృక్పథంతో కావలసిన అవసరాలు అందిస్తుందని ఈ సందర్భంగా వారికి హామీ ఇస్తూ మనోధైర్యాన్నిచ్చారు మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రాకాసి తండా నిర్వాసితులకు మాల మహానాడు సంఘం తోడుగా ఉంటుందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సీనియర్ జర్నలిస్ట్ గాదరి బాబు వరద నిర్వాసితులకు అన్నివేళలా అండగా ఉంటూ మాల మహానాడు ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో తమ శక్తియుక్తులను ఒడిపి అండదండగా నిలిచినారు తదినంతరం మాల మహానాడు జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కొప్పుల అశోక్ మాల మహానాడు తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు పప్పుల ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య కరాటే వేణు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర బాలగంగాధర్ జిల్లా రిపోర్టర్ పాగ యోనా కార్యదర్శి కాసిమాళ్ళ మహేంద్ర నాద్ లతో పాటు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులుగా మహేష్‌కుమార్ నియామకం పట్ల హర్షం వ్యక్తం..

### –ఐక్యత తోనే పదవులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 8)గౌడ కులస్తుల ఐక్యతోనే రాజకీయ, శాసన పదవులు సాధించుకోగల్గుతామని గౌడ సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం కారేపల్లిలో జనహక్కుల పోరాట సమితి(మోకు దెబ్బ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు బమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు కాంగ్రెస్ లోనే సముచిత స్థానం లభిస్తుందని మరోసారి నిరూపితమైందన్నారు. రాజకీయంగా గౌడలు ఎదగాలని దాని ద్వారా శాసన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మోకు



దెబ్బ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తాళ్లూరి చంద్రయ్య, చీమలదారి సత్యం, బోర్ల వెంకన్న, పాసిన్ని నాగేశ్వరరావు, మామిళ్ల శ్రీను, కాసగాని రామారావు, గద్దమీద రామారావు, శేషయ్య, ఆరెల్లి రవి,నర్సయ్య,మామిళ్ల శ్రీను తోడేటి రమేష్, పానుగంటి విజయ్, గాదె సుబ్బయ్య, నవీన్,సూరి పాల్గొన్నారు.

# బచ్చల నంద స్ఫూర్తితో పోరాటాలు..

## -తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి మరవలేనిది ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 8)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బచ్చల నంద స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే. నరేంద్ర అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో బచ్చల నంద 15వ వర్ధంతి ని నిర్వహించారు. ఈసందర్భంగా వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగినసభలో కే.నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని చీమలపాడుప్రాంతంలో ఉధృతం చేయటం కోసం చంద్రగొండ మండలం నుండి వచ్చి పార్టీ అప్పచెప్పిన పనిని బచ్చల నంద నిర్వహించారని అన్నారు. సాయుధ పోరాటం విరమణ అనంతరం వెట్టి, జీతగాళ్ల పోరాటం, పోడు, కూలీరెట్ల పోరాటాలల్లో కీలక భూమికి పోషించిన బచ్చల నంద సీపీఐ(ఎం) నిత్యం పరితపిం చారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ చరిత్ర వక్రీకరించి పోరాట చరిత్రలో మతతత్వాన్ని జప్పించాలని దృష్ట పన్నాగం పన్నుతుందన్నారు. సాయుధ పోరాటం కులమతాలకు అతీతంగా భూస్వామ్యవ్య వస్థకు వ్యతిరేకంగా రైతు, కూలీలు ఐక్యం పోరాడారన్నారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని బాజుమల్లాయి గూడెం మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి అవిష్కరించారు. ఈకార్య క్రమంలో నాయకులు మన్నెం బ్రహ్మయ్య,సూరభాక సర్వయ్య, బచ్చల బుజ్జమ్మ,బచ్చల వెంకన్న, ధరావత్ వినోద్, గుగులోతు రవి, బానోతు శివ, చిలక వెంకటేష్, బచ్చల నంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాయగూడెంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

## -బీసీ సెల్ జిల్లా నాయకులు బోయిన వేణు - నాగమణి దంపతులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలవేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు బోయిన వేణు - నాగమణి దంపతులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.గణనాధుని ఆశీర్వాదాలు అందరూ పొందాలని, గణనాథుడు ఆరోగ్యం ఆయుషు అభివృద్ధి కలుగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు నంబూరి నరేష్,యువజన నాయకులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# నాను తండాకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

## -33 కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

పాలేరు వరదల వలన సర్వస్వం కోల్పోయిన నాను తండ కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. శనివారం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన కూసుమంచి మండలం నర్సింహులు గూడెం పంచాయతీ పరిధిలోని నాను తండాను మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సందర్శించి తండాలో నివాసం ఉంటున్న 33 కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ భారీ వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వరదలతో ఇంట్లో వస్తువులు అన్ని పాడైపోయి నాయని, బియ్యం, ధాన్యం, కోళ్ళు మేకలు, పశువులను కోల్పోయారని అన్నారు.

వరద బాధితులకు ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోత్ బస్కీ నాయక్, నర్సింహులగుడేం మాజీ సర్పంచ్ శీలం గురుమూర్తి, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు హలావత్ నరశింహరావు, మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు అజ్మీర్ శంకర్, గుగులోత్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి......

## -ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి గోవిందరావు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా చెరువు లకు గండి పడి భారీగా నష్టం కలిగిందన్నారు. పంటలకు తీరని నష్టం కలిగించే అవకాశముందని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పొలాలు పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాలని, తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులను నిరోధించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

మిర్చి,పెసర,వరి పంటలు నీట మునిగి పెద్దఎత్తున నష్టపోవడంజరిగిందన్నారు.కేవలం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలే కాకుండా ప్రతి గ్రామంలో తక్షణమే అధికారులు క్షేత్రసాయిలో పర్యటించి నీట మునిగిన పంట పొలాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# వైరా మున్సిపాలిటీలో పలువార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్




**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో ఎంపిడిఓ కార్యాలయం రోడ్డు నందు షేక్ అబ్దుల్ నివాసం రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు పూర్తిగా తడిచి నాని ఇంటి పై కప్పు కులీ అబ్దుల్ కుమార్తె మీదా పడి తలకు గాయలైనాయి వారి నివాసాన్ని సందర్శించి పరామర్శించినారు అనంతరం వార్డులో పూర్తిగా తడిచి ప్రమాదంగా మారిన నివాసాలని పరిశీలించి అధికారులను రిపోర్ట్ రాసుకోమని అదేశించినారు. అదేవిధంగా ఆ వార్డులో నీళ్ళు నిల్వ వుండకుండా డ్రైనేజీలు సరిచెయ్యమని అదేశించినారు.అనంతరం 02 వ వార్డు నందు గత కొన్ని సంవత్సరాలుగా స్మశానవాటికకు దారి లేక ఆ వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఆ యెక్క వార్డు నందు పర్యటించి అక్కడి స్మశాన వాటికను పరిశీలించారు అనంతరం అధికారులను చర్చించి రోడ్డు ఇప్పించ మార్గం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, పొదిల హరినాథ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, బండారు నాగరాజు, ఎండీ అన్వర్, షేక్ అఫ్జల్, షేక్ ఆన్సర్, వేముల కుమార్, రాచకొండ సాయి, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అప్రోచ్ రహదారి తూముల మధ్య గండి...

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



ఖమ్మం- బోనకల్ ప్రధాన రహదారిలో నాగులవంచ బండి రేవు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఆర్అండ్బీ వంతెన అప్రోచ్ రోడ్డు రెండు తూముల మీద పెద్ద సొరంగం (గండి) ఏర్పడింది.... అటుగా భారీ వాహ నాలు వెళ్తే ప్రమాదం.. నాగులవంచ వద్ద నిలిచి పోయిన ఆర్టీసీ బస్సులు. అటుగా వెళ్లే ద్విచక్ర వాహన దారులకు ప్రమాదం పొంచి ఉంది.. జాడలేని కాం ట్రాక్టర్... పట్టించుకోని ఆర్.అండ్.బీ అధికారులు... తస్మాత్ జాగ్రత్త..

# కూలిన గుడిసె గోడలు...తప్పిన ప్రమాదం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా గుడిసె తడిసి గోడలు కుప్పకూలి పోయాయి. వృద్ధురాలు నిద్రిస్తున్న సమయంలో గోడలు కూలటంతో ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామంలో గుగులోత్ లక్ష్మి (60) ఆమె కుమారుడు వీరబాబులు నివాసం ఉంటున్న పూరి గుడిసె అర్ధరాత్రి కూలింది.ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మట్టి గోడలు తడిసి పెల్లలు విరిగిపడ్డాయి.నిద్రిస్తున్న సమయంలో మట్టి గోడలు పడటంతో తల్లి, కుమారుడు ఉలిక్కి పడి లేచారు.గోడలు పడుతున్న విషయం ను తెలుసుకుని పక్కనే ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లి తలదాచుకుంటున్నారు. గుడిసె నిండా నీటితో చెరువు ను తలపిస్తుండటంతో వృద్ధురాలు నీటిని ఎత్తిపోసింది.ప్రమాదకరంగా మారిన గుడిసె నుంచీ బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిరుపేదలైన లక్ష్మి కుటుంబంకు పక్కా గృహమును మంజూరు చేసి నిర్మించాలని ఆ కుటుంబమును ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డివిజన నాయకులు మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు అధికారులను ప్రభుత్వమును కోరారు.వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

# వర్షం వలన ప్రజలు అప్రమతంగా ఉండాలి

**-ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

వర్షం వలన ప్రజలు అప్రమతంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచించారు.మండలం లోని సుర్దేపల్లి, రామచంద్రాపురం, కట్టుకాచారం గ్రామాలలో అదివారం అధికారులు సందర్శించారు.జడ్పీ సీఈవో దీక్షారైనా,డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ ఇమ్రాన్ లు సందర్శించారు.ముంపు ప్రాంతాలలో ఉంటున్న వారిని కలిసి వర్షాలు,వరద పరిస్థితి ని తెలియజేశారు. అవసరమైతే మళ్లీ పునరావస కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని సూచించారు.అనంతరం ఆయా గ్రామాలలో పారిశుధ్యం పనులను పరిశీలించారు.ఏటీ ఉధృతం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ప్రజలు తాగునీటి ఇబ్బందులు రాకుండా,కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ,బోదులబండ వైద్య అధికారి డాక్టర్ గీత ,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు...

కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)..

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేడు రద్దు చేస్తున్నట్లు ఆదివారం ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తూ్తంమని తహశీల్దార్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

## సత్తుపల్లిలో వినాయక చవితి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా, ఐడీసీ చైర్మన్ మువ్వా**





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం ప్రసన్న గణపతి టెంపుల్‌పట్టణంలోని ప్రసన్న గణపతి ఆలయంలో పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిగణ నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో 820 బృందాలతో వైద్య సేవలు

**-జిల్లా వ్యాప్తంగా 460 డెంగీ కేసులు నమోదు...**

**-జిల్లాలో తగ్గుముఖం పట్టిన జ్వరాలు**

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.సుబ్బారావు**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 820 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డీయంఅండ్‌హెచ్ఓ) డాక్టర్.సుబ్బారావు తెలిపారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆదివారం ఆకస్మిక సందర్శించారు.పలు రికార్డులు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా సిబ్బంది కి పలు సూచనలు,సలహాలు అందించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. ఈ -సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... జిల్లాలో ముంపు ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అందు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ సీజన్లో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 460 డెంగు కేసులు నమోదైనట్లు తెలిపారు.వర్షాల వలన జ్వర పీడిత కేసులు తగ్గినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అన్నారు.దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవాలని అన్నారు. జ్వరాలు తగ్గినప్పటికీ జరుగు దగ్గు వచ్చే అవకాశం ఉందని,కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు.ముంపు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ గీత, స్టాఫ్ నర్స్ లు శ్రీలత,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**-కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్









ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య 63వ జన్మదిన వేడుకలు కామేపల్లి మండలం లో ఘనంగా జరిగాయి. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అధ్యక్షతన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన కోరం కనకయ్య బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మండల పొందుతున్నారని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోరం కనకయ్య కృషి అనలేనిదని మండల అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య. పిఎసిఎస్ కామేపల్లి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు. మాజీ ఎంపీపీ మాలోతు శరత్ నాయక్. బొడ్డు లక్ష్మీనారాయణగుగులోతు రవి. రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**-ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి గోవిందరావు**







చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా చెరువు లకు గండి పడి భారీగా నష్టం కలిగిందన్నారు. పంటలకు తీరని నష్టం కలిగించే అవకాశమందని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పొలాలు పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాలని, తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులను నిరోధించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చి,పెసర,వరి పంటలు నీట మునిగి పెద్దఎత్తున నష్టపోవ డంజరిగిందన్నారు.కేవలం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలే కాకుండా ప్రతి గ్రామంలో తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన పంట పొలాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

## టెక్వీన్ ఇన్ఫోటెక్ సాఫ్ట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణి







**ఖమ్మం -సూర్య మేజర్ న్యూస్....**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వరద ఉధృతికి నిరాశ్రయులుగా మిగిలిన లోతట్టు ఏరియాలోని కవిరాజ్ నగర్, దంసాలపురం, దానవాయి గూడెం, జలగం నగర్,నాయుడు పేట లలో వరద బాధిత వేయి కుటుంబాలకు ఆదివారం టెక్వీన్ ఇన్ఫోటెక్ సాఫ్ట్ సంస్థ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ గుమ్మడపు దామోదరరావు సూచన మేరకు డైరెక్టర్ రమేష్ రావు,అడ్మిన్ మేనేజర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో 5 కేజీల బియ్యం తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్,మౌనిక్ కుమార్,రాజేంద్ర ప్రసాద్, అనిల్, నరసింహారావు, అనూష, శ్రావణి, నవీన్,శివ, సాయి, మహేష్,సాయి కుమార్,రాజేష్,దుర్గా, ప్రసాద్,నవీన్, శ్రీను,సాయి, రాంబాబు,సాయి,గోపి కృష్ణ,కౌశిక్,యాసిన్ పాషా, సత్యనారాయణ, వెంకట్ సాయి కుమార్, మణికంఠ, రాజా, వినయ్,( బహ్మయ్య, ఉదయ్,వినోద్ కుమార్,పవన్,సాయి కుమార్ పాల్గొన్నారు.

## సహాయక చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి



**సూర్యా ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 8**

ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా అటవీ అధికారి ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు జిల్లా అటవీ అధికారి ఛాంబర్ లో పంపిణీ చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, బాధలో ఉన్న ముంపు బాధితులకు మేమున్నాం అంటూ రక్షణ కల్పించి, వారిలో మనోస్థైర్యం నింపాలని అటవీ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

## మహేష్ గౌడ్‌ని అభినందించిన మంత్రి తుమ్మల



**సూర్యా ప్రతినిధి ఖమ్మం.**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలసి ఆయనకు అభినందనలు తెలియజేశారు.మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మున్ముందు మరింత ముందుకు సాగుతుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పార్టీ మరింత చురుకైన పాత్ర పోషించి ప్రజల అభిమానాలు చూరగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాసేవకు పదవి విరమణ ఆటంకం కాదు - మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**



సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలోని బెటాలియన్ ఫంక్షన్ హాల్ యందు బేతుపల్లి గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సత్తుపల్లి ఎంపీపీ దొడ్డ - హైమావతి శంకర్ రావు పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేవకు పదవి విరమణ ఆటంకంకాదని తెలియజేస్తూ గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో మండలంలో ఎంపీపీ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ దొడ్డా హైమవతి - శంకర్ రావు లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కూసంపూడి రామారావు, యాగంటి శ్రీనివాసరావు, గంగారం సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, షేక్ రఫీ, వీరపనేని బాబి, అంకంరాజు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, స్థానిక నాయకులు మందపాటి వాసురెడ్డి, చీపు జగదీష్, సిద్ధిబోయిని సత్యనారాయణ, కలసాని గజేంద్ర రావు, చీపు బ్రహ్మం, చీపు సత్యనారాయణ, ఓరుగంటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, తోట నాగరాజు, మల్లెల్లి పవన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి వరద సాయం...!

- బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది
- క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
- తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ









**ఖమ్మం రూరల్ :సూర్య మేజర్ న్యూస్....**

పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలం లోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాట యోధుడు :సత్తెనపల్లి రామకృష్ణ

**వైరా.సూర్యమేజర్ న్యూస్ః**



ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో విద్యుత్ పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ 24 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అదేశాలు అమల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు వచ్చాయి అని వినియోగ బిల్లులు పెంపుదల, ప్రవైటీకరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయిగా ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాటం లో సత్తెనపల్లి రామకృష్ణ పోలీసులు కాల్పుల్లో మరణించారు అని అన్నారు.విద్యుత్ ప్రైవేటు కార్పొరేట్ పర్వం చేయుటకు కేంద్ర ప్రభుత్వం నేటికీ ప్రయత్నాలు తీవ్రతరం చేస్తుంది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి నేటి ఉభయ తెలుగు రాష్ట్రలు వ్యవసాయ రంగం కు ఉచిత విద్యుత్తు పథకం అమలు చేయడం లో రెండు దశాబ్దాల క్రితం జరిగిన వీరోచిత విద్యుత్ పోరాటం భూమిక అన్నారు, విద్యుత్ పోరాట స్ఫూర్తితో వ్యవసాయ రంగం లో కార్పొరేట్ శక్తులు ఆధిపత్యాన్ని సవాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత,కురుగుంట్ల శ్రీనివాసరావు మల్లెంపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలకు జై





**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**

పవిత్రమైన వినాయక చవితి పండుగ భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థి నాడు జరుపుకుంటారు. ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టమైనది ఈ రోజున ప్రతి భక్తుడు తన ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజాధికాలు నిర్వహించి భగవంతుడి ఆశీర్వాదం పొందుతారు అయితే వినాయక విగ్రహం అనగానే ప్రస్తుతం మార్కెట్లో లభించే పాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన విగ్రహాలను చాలామంది వాడుతుంటారు కానీ అలాంటి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి అంతేకాకుండా ధర్మ గ్రంథాలలో కూడా మట్టి గణపతిని వాడాలని పేర్కొంది మట్టితో చేసిన గణపతి విగ్రహం ప్రయోజనాలు హిందూ మత గ్రంథ పురాణాల్లో కూడా ప్రస్తావించారు మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయటమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుని ప్రజాబలం కూడా సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు వైరా మండలంలో గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెరగడంతో ఎక్కువమంది మట్టితో చేసిన గణనాథులను ప్రతిమలు ప్రతిష్టించారు వైరా మండల కేంద్రంలో రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు వినాయకులను సిద్ధం చేశారు. 8 నుండి 15 అడుగుల ఎత్తు వరకు ఉండే నాలుగైదు సైజుల్లో ఉన్న విగ్రహాలు అమ్ముడుపోయాయని చెబుతున్నారు.వైరాలో గత 17 సంవత్సరాలుగా మట్టితో కూడిన గణపతులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ అయిన లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ప్రతి సంవత్సరం భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను అందిస్తున్నారు మట్టి విగ్రహాలు భక్తులు అందించడంలో అవగాహన కల్పించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ముఖ్య భూమిక పోషించారు. ఇదే స్ఫూర్తితో వాసవి క్లబ్ పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను అందిస్తున్నారు జల కాలుష్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు ప్రతి సంవత్సరం అందిస్తున్నామని గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. మట్టి విగ్రహాలు వాడాలని అవగాహన కల్పించడంతో మట్టి విగ్రహాల కోసం భక్తుల నుండి విశేష స్పందన వస్తుందని స్వచ్ఛందంగా వచ్చి భక్తులు తీసుకెళుతున్నారని తెలిపారు మట్టి విగ్రహాలతోని గణపతులను పూజిస్తే వైరా రిజర్వాయర్లు నిమగ్నం చేయడం మూలంగా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రావని అదే పాస్టర్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలు వాడటం నీరు కలుషితమై పర్యావరణానికి నష్టం చేకూరుస్తుందని జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు.

# వాగును వెడల్పు చేయాలని ధర్నా



**సూర్యప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 8**

ఖమ్మం నగరం నడిబొడ్డున ఇళ్ళమధ్య నుంచి వెళుతున్న వాగు ఆక్రమణలకు గురై నామరూపాలు లేకుండా పోయిందని, వాటినితొలగించి వెడల్పు చేయాలని కవి రాజనగర్ ప్రాంత వాసులు ఆదివారం ధర్నా చేపట్టారు. స్థానిక కోర్టు ముందర బ్రిడ్జిపై స్థానికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆందోళన నిర్వహించారు. ఖానాపురం చెరువు అలుగువాగు ఆక్రమ గురికావడంతో వరదలు వచ్చిన సమయంలో కవి రాజనగర్ వరదయ్య నగర్ ప్రాంతాలు ముంపు కు గురై ఇళ్లలోకి వరద చేరుతుందని తక్షణం సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, దీంతో ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

# కొలువు దీరిన గణనాథులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**



వైరా మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని శనివారం సాంప్రదాయ రీతిలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధ లతో వైభవంగా జరుపుకున్నారు విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించారు అడుగు ఎత్తులో ఉన్న మట్టి విగ్రహాలు మొదలుకొని 15 అడుగుల ఎత్తులో ఉండే నాలుగు ఐదు సైజుల్లో ఉన్న విగ్రహాలను వైరా ఖమ్మం తదితర ప్రాంతాల్లో ముందుగానే ఆర్డర్ చేసుకొని వాడవాడలా గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు వినాయక చవితి పర్వదిన సందర్భంగా శనివారం వైరా మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 300కు పైగా గణనాథులు కొలువు తీరారు అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు విగ్రహాలు ఏర్పాటు చేశారు విగ్రహాల వద్ద ఉదయం సాయంత్రం పూజారులచే పూజలు చేయించి వినాయకునికి నైవేద్యం పెట్టి భక్తులకు అందించారు వైరా మున్సిపాలిటీ పరిధిలో నవరాత్రి ఉత్సవాలకు గణనాథులు కొలువు తీరారు మండల వ్యాప్తంగా వాడవాడల ఆకర్షణంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులు పాటు రోజుకు రీతిలో గణనాథులు పూజలు అందుకోనున్నారు ప్రత్యేక సెట్టింగులు విద్యుత్ దీపాలు పచ్చదనం కనువిందు చేసేలా చవితి మండపాలు ముస్తాబు చేశారు. వైరా పట్టణంలో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు గత ఆరు సంవత్సరాలుగా శ్రీ వరిసిద్ధి వినాయక మందిరంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు వైరా లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో భారతమాత గజాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహి స్తున్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 9 అడుగుల మట్టి వినా యక విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు వైరా లోని సాయి నగర్ లో ఉన్న సాయిబాబా మందిరంలో శ్రీ వేద పాఠశాలలో శాంతినగర్ మండల పరిషత్ కార్యాలయం పరిధిలో 12వ వార్డులో రేచర్ల బజార్లో వాటర్ ప్లాంట్ పరిధిలో వైరా లోని ద్వారకా నగర్ ఎస్సీ కాలనీ లంబాడి తండా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లో బొజ్జ గణపయ్యల విగ్రహాలు ఏర్పాటు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు పిల్లలనుండి పెద్దల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు విఘ్నేశ్వరుని పూజిస్తే ఉన్నతివిద్య లభిస్తుందని సద్గుణ సంబంధమైన సంతానం కలుగుతుందని పునరావృత్తమైన మోక్షం కలుగుతుందని జీవితం ఆనందంగా సాగుతుందని ప్రజలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు సర్వ గుణాల అధిపతి అయిన వినాయకుడిని పూజిస్తే ఎలాంటి విఘ్నాలు లేకుండా తలపెట్టిన పనులు విజయవంతవుతాయని భక్తులు నమ్ముతారు వైరా గాంధీ చౌక్ లో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులచే కుంకుమ పూజలు శ్రీ సాయి వాసవి భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

# వినాయక మందిరంలో విఘ్నేశ్వరునికి వైభవంగా పూజలు



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

వైరాలోని కెవి సీఎం కాలేజీ దగ్గర గణేష్ నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు ఉదయం 6 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వైభవంగా పూజలు నిర్వహించారు మొదటి రోజున విఘ్నేశ్వరుని పూజల్లో మందిర కమిటీ చైర్మన్ వెంపటి రంగారావు రాజేశ్వరి దంపతులు పీటల మీద కూర్చుని పూజలు నిర్వహించారు. రెండో వరోజు వినాయక మందిరంలోకమిటీ కోశాధికారి రంగా సత్యనారాయణ వాసవి దంపతులచే అర్చకులు రాము స్వామివారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్ళు పానకం పులిహోర మూడు రకాల ప్రసాదములు స్వామివారికి సమర్పించి భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి మంత్రపుష్పం అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు. నవరాత్రి ఉత్సవాలను మందిర కమిటీ గౌరవ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య పర్యవేక్షణలో చైర్మన్ వెంపటి రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం సాయంత్రంప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని అర్చకులు రాము తెలిపారు పూజాధి కార్యక్రమాల్లో మందిరి కమిటీ సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు కార్యవర్గ సభ్యులు మోదుగు లక్ష్మయ్య రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు పిల్లల మరి శ్రీకాంత్ దంపతులు సుగ్గల మాధవి రాయపూడి వెంకటేష్ రజని దంపతులు పులి కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు వరసిద్ధి వినాయక మందిరంలో విగ్రహ దాతలు సాధం సాయి శైలజ హాస్వక అందించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు స్వామివారికి పూలదండలను నంబూరి రామారావు శ్రీదేవి దంపతులు పూజా సామాగ్రిని గ్రంధి ప్రవీణ్అందిస్తున్నారు. గజానన ఉత్సవ కమిటీ సభ్యులు కట్ల రంగారావు మాదినేని దుర్గాప్రసాదరావు పుప్పాల వెంకటేశ్వర్లు ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.

# సుధారాణికి విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం



**సత్తుపల్లి, సెప్టెంబర్ 7: సూర్యమేజర్ న్యూస్:ః**

సామాజిక సేవ చేస్తున్నందుకు గానూ ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన సనాతన ఆయుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి కి విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం లభించింది.. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సనాతన ఆయుర్వేద వైద్యురాలిగా, సమాజ సేవకురాలిగా సుధారాణి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె సేవా గుణాన్ని మెచ్చి జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ వారు సుధారాణిని విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు,సినీ యాక్టర్ శ్రీ తిరుపతి దొరై గారు, మల్కాజ్ గిరి కోర్టు జడ్జి బూర్గుల మధు సుధన్, గుత్తి కొండ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సి పాల్ గుత్తి కొండ కిరణ్ పాల్గొన్నారు.

# వనమా కాలనీలో వీధిలైట్లు మంజూరు చేయండి

### ఎస్.జె.కె. అహ్మద్, సయ్యద్ రషీద్

**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)** – వనమా కాలనీ ప్రధాన రహదారిలో వీధిలైట్లు మంజూరు చేయాలని కోరుతూ నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, జై తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్ లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఆదివారం క్యాంప్ ఆఫీస్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె.అహ్మద్, సయ్యద్ రషీద్ లు మాట్లాడుతూ పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీ కేఎల్ఆర్ బీ ఫార్మసీ కాలేజ్ పక్కనగల చెరువు కట్ట పైనుండి వనమా కాలనీలోకి వచ్చే ప్రధాన రహదారిలో వీధిలైట్లు లేక అనేక సంవత్సరాలుగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలోకి రావడానికి ఈ రోడ్డు ప్రధాన రహదారి అవడంతో కాలనీలోని చిన్నారులు, వృద్ధులు, మహిళలు, పురుషులు రాత్రి పూట ప్రయాణిస్తున్న సందర్భంలో ఇబ్బంది పడుతున్నారు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. చీకటిలో చెరువు కట్టపై విష సర్పాలు సంచరిస్తున్నాయి. ఆ ప్రాంతం చీకటిగా ఉన్నందున వేరే ప్రాంతానికి చెందిన పలువురు ఆకతాయిలు మద్యం సేవించి న్యూసెన్స్ కు పాల్పడుతున్నారు అని తెలిపారు . ఈ రోడ్డులో వీధిలైట్లు



లేకపోవడంతో బాటసారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వనమా కాలనీ ప్రధాన రహదారిలో వీధిలైట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో వనమా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, వనమా కాలనీవాసులు సయ్యద్ అక్బర్, యం.డి.అహ్మద్, ఓం ప్రకాష్, కొత్త సిద్ధారెడ్డి, ఆర్.చిమ్మి నాయుడు, వెంకటేశ్వర్లు, ఏవి రాఘవ, యం.డి.ఏజజ్, తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దు : సిపిఐ ఎం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాచలం పట్టణం స్థానిక జగదీష్ కాలనీలో గృహ సముదాయాల మధ్యలో నిర్మిస్తున్న 80 అడుగుల ఎయిర్టెల్ సెల్ టవర్ పనులను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఆర్డీవో , స్థానిక సీఐ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ,జగదీష్ కాలనీ ప్రజలు సెల్ టవర్ నిర్మాణము చేపట్టవద్దని వెంటనే నిలిపివేయాలని పెద్ద ఎత్తున అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో కూడ సెల్ టవర్ పనులు ప్రారంభించడం ఏమిటి అని ప్రశ్నించారు.. ఈ సందర్భంగా స్థానిక కాలనీ ప్రజలు అడ్డుకొని ఆ ప్రోక్లిలేను వెనక పంపడం జరిగినది ఇప్పటికే ఆ కాలనీ ప్రజలు స్థానిక ఎమ్మార్వో గ్రామపంచాయతీ ఈవో స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు వినతి పత్రాలు ఇచ్చిన వారు స్పందించకపోవడంతో మరల షెల్ టవర్ పనులు మొదలు పెట్టడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు ఆర్డీవో గారికి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. ఇ ప్పటికైనా ప్రజల మనోభావాలను ప్రజల అభిప్రాయాలను గౌరవించి స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు ఆ సెల్ టవర్ పనులు నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.. లే ని యెడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించినారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు డి లక్ష్మి , బోడ మని, నాగమణి, నాగరాజు, రామకృష్ణ, మచ్చా రమాదేవి ,గౌతమి ,మంగ, కాల నీ ప్రజలు అనేకమంది పాల్గొన్నారు.

# యంగ్ బాయ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవములు

### 15 అడుగులమట్టి గణనాథుడికి ప్రత్యేక పూజలు

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వఏరియా ఆసుపత్రి సెంటర్ నందు యంగ్ బాయ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15 అడుగుల మట్టి భారీ గణనాథుడు విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా యంగ్ బాయ్స్ గణనాథుడుకు ప్రత్యేకమైన గుర్తింపుఉంది ,పర్యావరణహితన్ని కోరుకుంటూ వివిధ రూపాల్లో ఉన్న గణపతిని ప్రతిష్టించడం నవరాత్రుల్లో భక్తిశ్రద్ధలతో పాటిస్తూ , గత 20 ఏండ్ల నుండి నిర్వహించడం యంగ్ బాయ్స్ కమిటీ యువకుల భక్తి భావానికి నీదర్శనం.హిందూ పండుగలు అనగానే ప్రకృతిని పూజించే పండుగలు కనుక , పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఏర్పాటు చేయకుండా , ప్రత్యేక మట్టితో విగ్రహాన్ని తయారు చేపించారు. సనాతన ధర్మంలో చేసే ప్రతి పనికి, కార్యానికి, వ్యవహారానికి,క్రతువుకు ఒక అర్థం ఉంటుంది. ప్రతి ఒక్క అంశం మానవుడితో పాటు ప్రతి జీవి మనుగడకు సంబంధించి జీవవైవిధ్యానికి ముడిపడి ఉంటుంది. ఆది దంపతులైన శివపార్వతుల పుత్రుడు గణపతికి మొదటి పూజ చేయడం సనాతన సంప్రదాయంలో కీలకం. పంచభూతాలన్నింటిలోనూ పరమేశ్వరుడు ఉన్నాడు. అన్నింటా అంతర్లీనంగా వినాయకుడు ఉన్నాడు. ఇక విశ్వవ్యాపకత్వం కలిగి ఉన్నది మట్టి ఒక్కటే. ఈ మట్టి నుంచే సకల జీవులు సృష్టించబడ్డాయి. మట్టి ద్వారా లభించే పోషకపదార్థాల ద్వారానే సర్వజీవులు పోషించబడుతున్నాయి.చివరకు సర్వజీవులన్నీ మట్టిలోనే లయమవుతున్నాయి. ఇదే సృష్టి రహస్యం. ఇదే పరబ్రహ్మతత్వం. ఈ సత్యం చాటేందుకే పరమశివుడు పరబ్రహ్మ



స్థూల రూపమైన భూమి నుంచి మట్టిని తీసి విగ్రహం చేసి ప్రాణం పోశాడు. లింగపురాణంలోని గణేశఖండం ప్రకారం శివుడే వినాయకుడి రూపాన్ని మట్టితో తయారు చేశాడు. మృతకేయ పరబ్రహ్మం కనుక మట్టితో వినాయకుడిని చేసి పరబ్రహ్మ స్వరూపంగాపూజించడం ఆనవాయితీగా వస్తోంది. అంతేకాక మట్టి పేద, ధనిక తేడా లేకుండా అందరికీ లభిస్తుంది. సర్వసమానత్వానికి ఏకైక తార్కాణం భూమి, మట్టి, వసుధ. విఘ్నేశ్వరుడు అందరివాడు. సర్వజీవ సమానత్వానికి ప్రతీక మట్టి వినాయకుడు. అందుకే మట్టి వినాయకుడికి ప్రాధాన్యత ఇవ్వాలనేది పురాణాలు చెప్పే సత్యం.

### మట్టి విగ్రహాన్ని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

అనే నినాదంతో గత ఐదు సంవత్సరాల నుండి భారీ మట్టి గణనాథుడు ప్రతిష్ట ఘనంగా యంగ్ బాయ్స్ యువకులు ప్రతిష్టిస్తున్నారు , నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తూ , ప్రతిరోజు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేస్తున్నారు.

# వాడ వాడల కొలువుతిరిన గణనాథుడు

**ఆళ్లపల్లి, సూర్య ( మేజర్ న్యూస్,)**– వినాయక చవితిని పురస్కరించుకుని మండల పరిధిలోని వివిధ గ్రామాలలోగణనాథుని విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ మేరకు మండల కేంద్రంలోని రామాలయం వద్ద నరేడ్ల శ్రీను సరస్వతి తంపతులు భగత్ సింగ్ కాలనీలో జోలం శ్రీను విజయ పోలీస్ స్టేషన్లో ఎస్సై రతీష్ మౌనిక దంపతులు అలాగే మర్కోడు రామాలయం వద్ద వెలిశాల రామ్మూర్తి పద్మావతి కార్తీక్ ప్రియాంక అలాగే బొడ్రాయి సెంటర్లో తాళ్లపల్లి నాగేశ్వరరావు సునీత





దంపతులు అలాగే మర్కోడు అంబేత్కర్ కారహలనీలో కీసరి సారయ్య,సుద్దరేవులో మాన్యం సుబ్బారావు శ్రావణి దంపతులు గణనాధుని విగ్రహాన్ని సమకూర్చి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మూడు రోజుల ముందు నుండే మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు వాడ వాడల కొలువుతతీరిన గణనాథుని మండపాల వద్ద సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు,కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి







### సింగరేణిలో బదిలీ వర్కర్ డిజిగ్నేషన్ వెంటనే రద్దుచేసి డిజిగ్నేషన్ పేర్లు తో మార్పులు చేయాలి- బి ఎం ఎస్

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )**– ఏబికెఎంఎస్ ,బిఎంఎస్ అధ్వర్యంలో కార్మికుల జాగరణ కార్యక్రమాలలో భాగంగా మెయిన్ వర్క్ షాప్ లో ద్వారా సమావేశం జివి కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమలో పి. మాధవ నాయక్,ఏబికెఎంఎస్ కార్యదర్శి జె బి సి సి ఐ , సి పి ఆర్ ఎం ఎస్ –ఎం ఈ ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ కోల్ ఇండియాలోని అన్ని కంపెనీలలో మరియు సింగరేణి లోని మూడు రీజియన్ల లో కొత్తగూడెం, రామగుండం మరియు శ్రీరాంపూర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను , కేంద్రీయ విద్యాలయాలు నిర్మించాలి మరియు తగినంత వైద్యాధికారులను, పారామెడికల్ సిబ్బందిని నియమించాలి. ఆసుపత్రిలో తగిన మోతాదులో నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు .కేంద్రీయ విద్యాలయాలు ప్రత్యేక నైపుణ్యం కలిగిన అధ్యాపకులను నియమించి, నాణ్యమైన సాంకేతిక విద్యను కార్మికుల పిల్లలకు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు వారి పిల్లలకు నాణ్యమైన విద్యా కోసం ప్రైవేట్ విద్యాలయాలకై లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోల్ ఇండియా సింగరేణి కంపెనీలలో క్యాడర్ స్కీమ్‌లను సవరించి, బదిలీ వర్కర్ సింగరేణిలో మాత్రమే అమలులో ఉంది, జనరల్ మజ్దూర్, మైనింగ్ సర్దార్, ఓవర్‌మాన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి పాత డిజిగ్నేషన్ ,హెూదా పేర్ల బదులుగా గౌరవప్రదమైన పేర్లు తో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియా , సింగరేణి కంపెనీలలో బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న మహిళలకు సాధికారత కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. కోల్ ఇండియా లో బొగ్గు గనుల కోసం భూ సేకరణకు పరిహారం పెంచాలని , భూమి పై ఆధారపడిన వారికి ఉద్యోగ కల్పన, పోస్టింగ్‌లో జరిగిన అవకతవకలను సరిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ , కొత్తగూడెం ఇంచార్జీ సంగెం చందర్, జాయింట్ సెక్రటరీ ఏ . ఠాకూర్, మెయిన్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కనుకుంట్ల రాజేష్, అల్లి ప్రకాష్ రావు, కాంట్రాక్ట్ యునియన్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు, సృజన్, రాకేష్, కె.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 9, సెప్టెంబర్ 2024

## బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ కార్పొరేట్ మతోన్మాద విధానం అవలంబిస్తుంది





**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.**

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)-** కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ కార్పొరేట్ మతోన్మాద విధానాల అరబిస్తూ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ వినోబా భావే కాలని శాఖ మహాసభ, దేవులపల్లి యాకయ్యనగర్, వంగాల రామస్వామి, పి రామకోటయ్య ప్రాంగణం లో ఘనంగా జరిగింది. ఈ మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ జండా ను పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు.అనంతరం విద్యుత్ పోరాట అమరవీరులకు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సీనియర్ జిల్లా నాయకులు స్వర్గీయ దేవులపల్లి యాకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.బిజెపికేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని దానికి వ్యతిరేకంగా పోరాడే దాంట్లో సీపీఎం ప్రముఖంగా పనిచేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం లో ఉండి కూడా బీజేపీ నీ నిలువరించడం లో కానీ కార్మికుల వేతనాలు పెంచాలని కాని కాంగ్రెసు చూడటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఋణ మాఫీ రైతు లందరికీ చేయాలని , ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పించన్లు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇల్లందు మండలాన్ని పారిశ్రామిక కేంద్రంగా గుర్తించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,మున్సిపాలిటీ ప్రతిరోజూ మిషన్ భగీరథ నీరు,పారిశుధ్యం పనులు కల్పించాలని,కోతులు , కుక్కల బెడద నివారించాలని మహాసభలో తీర్మాణించారు. వినోబాభావే కాలని నూతన శాఖ కార్యదర్శిగా కడారి వెంకటమ్మ ను ఎన్నుకున్నారు. సమావేశంలో ఇల్లందు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ,వరంగంటి రాజ మొగిలి,ఆలేటి సంధ్య, కల్లెపల్లి మరియా,సోమలక్ష్మి, యాకమ్మ,దేవేంద్ర, ఎం లక్ష్మీ,తాళ్లూరి పద్మ, లక్ష్మీ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సంస్థ ఆద్వర్యంలో ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ కేంద్రం చుట్టూ పెన్సింగ్ (కంచె )ఏర్పాటు చేశారు

**కరకగూడెం సూర్య(మేజర్ న్యూస్)-** కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగారుగూడెం (గోత్తి కోయ ) గ్రామంలో ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం ఆవరణం చుట్టూ పెన్సింగ్ (కంచె )ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ,అంగన్వాడీ కేంద్రం ఆవరణం చుట్టూ పెన్సింగ్ (కంచె )ఏర్పాటు చేయాలని చెత్తా, చెదారం లేకుండా చూసుకోవాలన్నారు. వీటివల్ల దోమలు వ్యాప్తిచెంది రోగకారకాలు అవుతాయన్నారు. టైఫాయిడ్ ,మలేరియా , డెంగ్యూ వంటి వ్యాదుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత అవసరం అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆవరణం చుట్టూ గడ్డి,చెత్త, చెదారం, పెన్సింగ్ లేదా కంచె లేకుండా ఉండడం గమనించారు. పాములు, దోమలు, తేళ్లు ఇటువంటి చెత్తా, చెదారంలోకి చేరడం వలన ప్రాథమిక పాఠశాల



,అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల కు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలియ పరిచి వెంటనే గ్రామస్తులందరి చేత స్వచ్ఛందంగా శ్రమదానం ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ ఆవరణం చుట్టూ పెన్సింగ్ లేదా కంచె ఏర్పాటు, చేపించి ఆవరణంలో చెత్త,గడ్డి లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. ఈ కార్యమంలో ఆధార్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు మడకం నందయ్య, కలం భీమయ్య, రాము, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

### కొర్రీలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



**కరకగూడెం: సూర్య(మేజర్ న్యూస్)-** అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని రేషన్ కార్డు లాంటి కొర్రీలు లేకుండా రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రం లోని బట్టుపల్లి గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం ఊకే నరసింహారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ విధానాలనే అనుసరిస్తుందని ఆ విధానాలతోనే ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించారని ఆరు గ్యారెంటీ ల స్కీమ్ తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న సన్న కారు రైతులను కొట్టి బడా బాబులకు కట్టపెట్టే విధానాన్ని అనుసరిస్తుందని రైతుబంధులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శిస్తూనే రైతు బందులో కొన్ని ఎకరాల వరకే పరిమితం చేస్తామనటం అంటే అదే రుణమాఫీలో ఎన్ని ఎకరాలు ఉన్నా సరే రుణమాఫీ చేయడం అంటే చిన్న సన్నగా రైతులను కొట్టి బడా రైతులకు పెట్టడమేనని బడా బాబులకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఈ సందర్భంగా వారు దుయ్యబట్టారు 6 గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు కరెంటు ఆరోగ్యశ్రీ మినహా ఏది పూర్తిస్థాయిలో అమలు చేసిన పరిస్థితి లేదని మహిళలకు నెలకు 2500 ఎప్పుడు వేస్తారో తెలపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి ఇస్తానన్న 12000 రూపాయలు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని ఈ సందర్భంగా వారు విమర్శించారు రానున్న రోజుల్లో మండలంలో పార్టీ శాఖ మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభ లలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను చర్చించి ప్రజా ఉద్యమాలుగా మలుస్తామని దీర్ఘకాలికంగా ఉన్నటువంటి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించి ఆదరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య, కణితి రాము తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ మేరీ మాత జన్మదిన మహోత్సవం





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ ఆర్.సి.యం పునీతులు పేతూరు, పౌల్ చర్చి లో ఆదివారం పరిశుద్ధ మేరీ మాత జన్మదిన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు తెలిపారు. తొలుత విచారణలోని సంఘం సమక్షంలో పరిశుద్ధ మేరీ మాత గ్రోటో నుండి ప్రదర్శనగా బయలుదేరి, జోజప్ప సహాయంతో చర్చిలోకి ప్రవేశించారు. అనంతరం ఫాదర్ యాకోబు ప్రసంగించారు. సృష్టిలోని ఆరంభంలో ప్రధమ అవ్వ ద్వారా ఈ లోకానికీ వచ్చిన పాపాలను ఆధ్యాత్మిక రెండో తల్లిగా పరిశుద్ధ మరియమ్మ ఆ పాపాన్ని జయించి సర్వశక్తిమంతుడైన యేసుక్రీస్తు ప్రభువు వారికి జన్మనిచ్చి ప్రపంచానికి త్యాగం చేసిందని గుర్తు చేశారు. అనంతరం చిన్నారి పిల్లలతో కేక్ కటింగ్ నిర్వహించి భక్తులకు విశ్వాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ సుపీరియర్ మేరి శాంతాల్, ప్రిన్సిపాల్ మహిత, దామరిస్, స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ముత్తమాల పూజ, శ్రీనివాసరావు, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, అంబోజు నారాయణ, రాంబాబు, మహిళ నాయకులు సులోచన, రుక్మిణి, అన్నపూర్ణ, రాజీ,మంగా, ఝాన్సీ, జయమ్మ, కుమారి, సునీత, విజయ్ కుమారి, రమణ, కనకలక్ష్మి, అన్నమ్మ, యూత్ సభ్యులు మద్దెల నవీన్, బొబ్బిలి జీవన్, కిరణ్, ఉదయ్, సందీప్, జోజి, చిన్ను, క్రీస్తు రాజు, పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి-నిమ్మలరాంబాబు



**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –**పాల్వంచ మండలం సత్యనారాయణపురం (మొండి కట్ట) గ్రామంలో సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు బరగడి దేవదానం, విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా నాయకులు మూర్తుజా తుఫాను వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులతో చర్చించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన మండలంలో అనేక గ్రామాలలో మరియు పట్టణ పరిధిలో శివారు గ్రామాలలో పత్తి, వరి, మొక్కజొన్న ,పామాయిల్, వేరుశనగ తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు . మొండి కట్ట గ్రామంలో గండికోట శంకర్ కు చెందిన 8 ఎకరముల పత్తి పంట మరియు పామాయిల్ తోట పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇసుక మేట పోసి ,కొన్నిచోట్ల పంట మొత్తం కొట్టుకుపోయి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయని. కంది మల్లేష్, గండుగల రాములమ్మ, బండారు కరుణాకర్ ,చీట్ల వెంకటరావు, బొద్దోజు సువర్ణ, రావుల పుల్లయ్య ,ప్రసాద్, రామారావు ల మిర్చి, వరి ,పత్తి పంటలు కూడా దెబ్బతిన్నాయని.పంట నష్టపోయిన రైతాంగాన్ని సమగ్ర సర్వే నిర్వహించి పత్తి, మిరప ,పామాయిలు ,మొక్కజొన్న, వేరుశనగ పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు–, వరి పంటకు ఎకరానికి 30 వేల రూపాయలు ,పప్పు ధాన్యాలు ఎకరానికి 20,000/- రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని.రైతులు వెంటనే పంట వేసుకునేందుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి లక్ష రూపాయల బ్యాంకు రుణం తక్షణమే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు: గండికోట శంకర్, దేవేందర్, రాములమ్మ ,మల్లేష్, కరుణాకర్, సువర్ణ ,వెంకట్రావు ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాలు





**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో, జానంపేట, ఈ బయ్యారం, పినపాక, గోపాలరావుపేట, దేవినేపల్లి పలు గ్రామాలలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు శనివారం ఉదయం నుండి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మండపాల వద్ద గణనాథుడికి ఇష్టమైన పిండి వంటకాలు సమర్పించి ప్రక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులు ఆటపాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాడిపంటలు పశు సంపద వృద్ధి చెందాలని గణేష్ ని వేడుకున్నారు. ప్రతి గ్రామంలో ఆలయ కమిటీ వారు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# మండల వ్యాప్తంగా వినాయకచవితి వేడుకలు

### కొలువుదీరిన గణనాదులు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం వినాయకచవితి పర్వదినాన్ని భక్తులు ఘనంగా నిర్వహించుకునన్నారు. భక్తులు ఏర్పాటు చేసిన వివిధ రకాల మండపాల్లో వివిధ రూపాలలో బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని స్వామివారికి వివిధ రకాల పూలతో, పత్రి, ఫలాలతో ఇళ్ళ వద్ద గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలను జరిపారు. పట్టణంలో బస్టాండ్ సెంటర్ వద్ద శ్రీ లక్ష్మిగణపతి ఆలయం వద్ద గణపతి మాల ధరించిన దాదాపు 30మంది స్వాములచే ఉత్సవ స్వామివారు కొలువుదీరారు. ఈ నేపథ్యంలో ఆలయంలో గణపతి పూజను వైభవోపేతంగా నిర్వహించారు. అదే విధంగా రింగ్‌రోడ్ సెంటర్, పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధి, గౌడబజార్, కాళింగుల బజార్, మంగళబజార్, శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి దేవాలయం, గాంధీబొమ్మ సెంటర్, కోనేటిబజార్, డ్రైవర్స్‌కాలనీ, అటెండర్ కాలనీ, సీతారామరాజు కాలనీ, ఫైర్ కాలనీ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు.

# మండలపరిధిలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### పూజల్లో పాల్గొన్న కోనేరు సత్యనారాయణ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులే మనందరికీ శ్రీరామ రక్ష అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. వినాయక చవితి సందర్భంగా మండలాపరిధిలోని పెనగడప, శ్రీనగర్, ములుగుగూడెం, రాంపురం గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండపాల్లో కోనేరు సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షుడు పౌల్, 22వ వార్డు కౌన్సిలర్ మసూద్, మాజీ ఎంపీటీసీ కొండల్, అచ్చ నాగరాజు, ఆకిరెడ్డి వెంకన్న , రవిగౌడ్, ముద్దంగులు మేఘనాథం, అస్గర్, కుమారస్వామి, కట్ట శ్రీను, గురుమూర్తి, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి- షేక్ యాకూబ్ షావలి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** కనీస వేతనాల జీవో ప్రకారం హమాలీ కార్మికులకు వేతనాలను అమలు చేయాలని, హమాలి కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబు షావలి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల హమాలి, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్-ఐఎఫ్టియు ఇల్లందు కమిటీ సమావేశం ఏలేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా హమాలీల కార్మికుల బతుకులు మారడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు.సివిల్ సప్లై లో పనిచేస్తున్న హమాలి కార్మికుల వేతన ఒప్పందం, ఈనెల 10న హైదరాబాదులోని సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయ అధికారులు, జేఏసీ ఆధ్వర్యంలోనీ ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, టిఆర్ఎస్కెవి యూనియన్ ల ఆధ్వర్యంలో చర్చలు జరగనున్నాయని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలోని ఈ హమాలి కార్మికులకు పిఎఫ్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు.




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కొన్ని సంవత్సరాలుగా హమాలీల పేరు మీద ఇన్సూరెన్స్,పిఎఫ్ కట్టడం లేదని తెలిపారు. జరగబోయే ఈచర్చలలో హమాలీ కార్మికులకు, కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ,ఇన్సూరెన్స్, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, కార్మికులకు ఎక్కడ విశ్రాంతి గదులు అవసరం ఉంటే అక్కడ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మోటం సంపత్, అధ్యక్ష కార్యదర్శులు ఏలేందర్, బోల్ల సీతారాములు, రమేష్ నాగేష్ చంద్రమౌళి రాజశేఖర్ పాల్గొన్నారు.

# కవి, గాయక రాగం మూగబోయింది

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రముఖ సీనియర్ రచయిత, కవి, గాయక కళాకారుడు విశ్రాంత ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయుడు జీ వి బి ప్రసాద్(75) ఆదివారం మృతి చెందారు.. స్థానిక గాజుల రాజం బస్తికి చెందిన ప్రసాద్ ప్రభుత్వ విద్యా సంస్థ విశ్రాంత ఉపాద్యాయులు కళాకారులు సంగీత దర్శకులు ఎం .కృష్ణస్వామి స్థాపించిన ప్రియదర్శిని ఆర్కెస్ట్రా లో రచయిత గా, గాయకులుగా ఎన్నో సమాజ చైతన్యగీతాలు, జానపదగీతాలు, భక్తి గీతాలు వ్రాసి కళారంగానికి ఎంతో సేవ చేసారు."ప్రత్యేకంగా “ రమ్యలలిత సంగీత విభావరిని “ కొత్తగూడెం సంగీత ప్రియులకు పరిచయంచేసిన మొదటి కళాకారులు.



స్వర్గీయ రాజీవ్ గాంధి కి ప్రత్యేక గీతాలను వ్రాసి ఖ్యాతి గడించారు.. గత కోద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని బసవ తారకం ఆసుపత్రి లో చేరారు..క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంగీత దర్శకులు ఎం . కృష్ణ స్వామి, సినీ సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ, సినీ నేపథ్య గాయకులు అల్లిశంకర్,సినీ గేయ రచయిత ఆచార్య మద్దెలశివకుమార్, కే. రాందాస్, సీ హెచ్ జన్ రత్నం, టి ధన్ రాజ్, శుభాకర్, రత్నాకర్, భరతమాత, ఎస్ కె. ఇక్బాల్ పాషా, కే. లక్ష్మణ్, దేవసహాయం, రాజలింగం, బిక్కులాల్, రంజిత్ కోరి, ఎ.ప్రసాద్, షరీఫ్ బాబా, విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగ సంఘ నాయకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, పాపయ్య, ఫోటో ఆనంద్,మిమిక్రీ రమేష్ లు జీవీబీ ప్రసాద్ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసారు.

# గొర్రెల కాపరుల ప్రాణాలను కాపాడిన ఎస్సై రాణా ప్రతాప్








### భారీ వర్షంతో వరదలో చిక్కుకున్న మూగ జీవాలకు ఆపన్న హస్తం

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)మండలంలో శనివారం కురిసిన భారీ వర్షానికి అడవిలో పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో గొర్రెలు,మేకలు వాటి కాపరులు జల దిగ్బంధంలో చిక్కుకున్నారు.వర్షం ఎడతెరిపి లేకుండా సుమారు నాలుగు ఏకధాటిగా కురవడంతో మేకల కాపరులు 9 మంది ,300 లకు పైగా జీవాలు పెద్దవాగు దాటే వీలు లేకుండా వరద నీరు ప్రవహిస్తోంది.తమను అవతలి ఒడ్డుకు చేర్చే ఆపన్న హస్తం కోసం జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ కు ఫోన్లో సమాచారం ఇచ్చారు.వెంటనే ఎస్ఐ రాణా ప్రతాప్ తమ సిబ్బందితో అటవీ ప్రాంతానికి చేరుకున్నారు.పోలీస్ వాహనాల వెలుతురులో వాగు అవతలి వైపు నుంచి జీవాలను,కాపరులను ఇటు వైపుకు శ్రమించి సురక్షితంగా తీసుకొచ్చారు.సమాచారం అందిన వెంటనే స్పందించి జీవాల కాపరులను,300 జీవాలను కాపాడి వాగు ఇవతలి ఒడ్డుకు చేర్చి ఎస్సై రాణా ప్రతాప్,పోలీస్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్,పోలీస్ సిబ్బంది ని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ అభినందించారు.పలువురు రాజకీయ ప్రముఖులు మండల ప్రజలు పోలీస్ సేవలను ప్రశంసించారు.

# ఉల్వనూరు గ్రామంలో పర్యటించిన కోనేరు



**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో రైతుల పొలాలు నేలమట్టం అయ్యాయి . సోమవారం లోపు నష్టాన్ని పరిష్కరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఎం ఆర్ ఓ కోరారు . అనంతరం గ్రామంలో పర్యటించి వరద బాధితులకు నిత్యావసర సరుకులు , దుప్పట్లు పంపిణీ చేశారు .బాధితులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బరపటి వాసు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మిడిద సాయి చరణ్ గౌడ్ ,వాసం మంగయ్య,తెగల బాబు,దారం లక్ష్మణరావు,ఆకిరెడ్డి నరసింహారావు,బరపటి ప్రసాదు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ మండపంలో పూజలు చేసిన కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -**మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, గంధం నర్సింహారావు, వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, చింతా నాగరాజు, గంధం సతీష్, చిన్న పండు, గంధం వెంకటరావు, బండి ఉదయ్, గుజ్జుల రాము, చీమల నరేష్, కల్వకూరి ప్రశాంత్, చింతకాయల నగేష్, బానోత్ రాజు, గొర్ల వీరయ్య, రావుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి : మాలమహానాడు డిమాండ్

## -టి. పి .సి .సి. అధ్యక్ష పదవిని చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి

సూర్య (మేజర్ న్యూస్ )

చుంచుపల్లి ,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమం గురించి ఎన్నికల మానిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని ఆనాటి ప్రకటనతో దళితులు గిరిజనులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించారని. దళిత గిరిజన అండతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ టి , ఎస్ సి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని మాలమహానాడుతల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ శాసనమండలి సభ్యులు, తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి వినతిపత్రం ఇచ్చారు .

**- చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్-1ఎస్సి, ఎస్టి రిజర్వేషన్స్ పెంపు**

జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్లు 15 నుండి 18 శాతం ఎస్టీ రిజర్వేషన్లు 6 నుండి 12 శాతం వరకు పెంచాలి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం, ప్రతి నిరుపేద దళితునికి 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయాలి .ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్,



అన్ని కాంట్రాక్టు లలో , ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, మరియు ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రైవేటు కంపెనీలలో రిజర్వేషన్లు కల్పన, ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు వర్తింపు చేయాలన్నారు .గత ప్రభుత్వం గుంజుకున్నా ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూములను తిరిగి అసైన్లకే హక్కులు పునరుద్ధరణ చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడ్ల నాగరాజ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గిడ్ల పరం జ్యోతి రావు,గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ బొల్లు సత్యనారాయణ, నిజామాబాద్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నాంది వినయ్ కుమార్, న్యాయవాది కట్ట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5మైన్ అండర్ గ్రౌండ్ పనులను పరిశీలించిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్





కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-

పీవీకే 5గనిలో కంటిన్యూ మైనర్ , ఎల్ హెచ్ డి మిషిన్ లతో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. పీవీకే 5గని చాలా పెద్ద మైన్, ఈ మైన్ లో బొగ్గు ఉత్పత్తి తీయడం తేలికయిన విషయం కాదని, అయినప్పటికీ పీవీకే 5 కార్మికులు, అధికారులు, సూపర్ వైజర్లు , గేయిన్ వెల్ సిబ్బంది తో కలసి సమన్వయం చేసుకుంటు మెరుగయిన ఉత్పత్తి ని సాధిస్తున్నారు. పీవీకే 5మైన్ భవిషత్ కు ఎలాంటి డోకా లేదని కార్మికులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని ,సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టీ యు సి విజ్ఞప్తి చేశారు .కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పీవీకే 5 పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అండర్ గ్రౌండ్ లో దిగి కంటిన్యూ మైనర్ డిస్ట్రిక్ట్ కు వెళ్లి అక్కడ పనిచేస్తున్న కార్మికులను, అదేవిదంగా బెల్ట్ సెక్షన్, ఎల్ హెచ్ డి డిస్ట్రిక్ట్ వద్ద పనిచేస్తున్న కార్మికులను కలసి మాట్లాడారు . సి ఎం డిస్ట్రిక్ట్ లో వెంటిలేషన్ ప్రాబ్లెమ్ తీవ్రంగా వుంది. వెంటిలేషన్ సమస్యను పరిస్కారం చేయాలనీ గని మేనేజర్ దృష్టికి తీసుకురావడం జరిగినది. సీఎం డిస్ట్రిక్ట్ , ఎల్ హెచ్ డి డిస్ట్రిక్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వెంటిలేషన్ ను ఇవ్వడానికి ప్రేపరేషన్ వర్క్స్ జరుగుచున్నాయని త్వరలో గాలి సమస్య పరిష్కరిస్తామని తెలపడం జరిగినది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, చిలక రాజయ్య పిట్ సెక్రటరీ, నాగార్జున, సవీర్, వెంకటేశ్వర్లు, బాలు, అల్తాఫ్, రఫీరుద్దీన్ ,వెంకటేశ్వర్లు వినీత్, మోజీరావు, తదితరులు పాల్గొన్నారు.

# కవిత నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-

సింగరేణి సంస్థ కార్పొరేట్ ఆఫీస్లో .ఎం. ఐ.ఆర్.పి.యం గా బాధ్యతలు స్వీకరించిన కవిత నాయుడు ను ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మనీ ప్లాంట్ , స్వీట్స్ తో వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో సేఫ్టీ తో కూడిన ప్రొడక్షన్ మరియు ప్రొడక్టివిటీలో ముందు వరుసలో ఉన్నందున, ఏరియాలో ఉన్న ఉద్యోగులకు సహాయ సహకారాలు అందించాలని ఈ కార్యక్రమంలో అధికారి మూర్తి, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్.భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, కె.నటరాజ్,డి.శంకర్ బాబు, సిహెచ్ సాగర్, బి రాజేశ్వ రరావు, j రాజేశ్వరరావు, బ్రాంచ్ నాయకులు ఏం.అశోక్, సకినాల సమ్మయ్య, బిక్షపతి, కాసర్ల సమ్మయ్య,పోశం శ్రీనివాస్, ఎం కొమం ౕయ్య, ప్రభాకర్, వెంకటస్వామి, రాజశేఖర్, ఎస్కే గౌస్,అసిస్టెంట్ సెక్రటరీ సవిర్, నాయకులు యు.రమేష్ బాబు, వేణు,రాజ్ కుమార్, లింగయ్య, అక్బర్, యాకూబ్, కిషోర్, రెహమాన్ ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం.. ఆధ్వర్యంలో

## -వరద బాధితులకు సాంబ మసూరి (సన్నాలు)...వితరణ

సూర్య (మేజర్ న్యూస్ )-



మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన బొక్కల గడ్డ.. సారధి నగర్ ప్రాంతంలో ముంపు వాసులకు తమ వంతు సహాయంగా 500 మంది కుటుంబాలకు ఒక్కొక్క కుటు ంబానికి ఒక 1..kG చొప్పున సాంబ మసూరి (సన్నాలు) ఆదివారం రోజున వితరణ గావి ంచటం జరిగినది ఈ కార్యక్రమానికి వితరణ దాతలు. ఖమ్మం పట్టణ వాస్తవ్యులు. చెడే జనార్ధన్ ..ఉష.. కాజా రవికుమార్ .. సుజాత.. నీలి శెట్టి వెంకటేశ్వర్లు సౌమ్య.. ఈ సందర్భంగా సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ వరద బాధితులకు మా వంతు సహాయంగా మీ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించాం దాతల సహకారంతో ఇంకా మరికొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు సిద్ధంశెట్టి నాగమణి.. లగడపాటి వెంకటేశ్వర్లు. వేల్లంపల్లి వెంకట సుబ్బారావు. కోదుమూరు భద్రయ్య..వేముల సుధీర్ బాబు... ప్రతాపని రాజశ్రీ.. రంగా వెంకటప్పయ్య.. మరియు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు కోల్పోయిన కుటుంబాలకు తక్షణ చర్యలు చేపట్టాలి పక్కా ఇల్లునిర్మించాలి

సూర్య (మేజర్ న్యూస్ )-



టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వి. మనోహర్ రాజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్.మున్నేరు వరద బాధితులు సుమారు 50 కుటుంబాలకు భరోసా గా సి పి ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబానికి 25 కేజీ లు బియ్యం పార్టీ కార్యాలయం లో పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల విలయతండా కు సర్వసం కొట్టుకు పోయి కట్టు బట్టలతో అల్లాడి పోతున్నరని, గూడు చేదిరిపోయి నిత్యావసర సరుకులు, లేక రోజు భోజన దాతలకోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది అని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన నివాస కేంద్రాలు నామ మాత్రం గానే ఉన్నాయని, ఇలాంటి విప్పతులు అంచనా వేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని వారు అన్నారు.శనివారం తెల్లవార్లు మళ్ళీ వరద అని ప్రజలు బిక్కు బిక్కు మంటూ మున్నేరు వరద ప్రభావిత ప్రజలు ఆందోళన చెందారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ వారం రోజులు కురిసిన వర్షాలకు నివాసాలు, తిండి బట్ట సరిగా లేక





అనారోగ్యాలకు గురవుతున్నారు అని తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ముంపు లేకుండా పక్క ఇల్లు నిర్మించాలని, మున్నేరు పరివాహక ప్రాంతం మొత్తం కరకట్ట కట్టాలని, విష జ్వరాలతో మగ్గుతున్న మున్నేరు వరద ముంపు ప్రజలకు స్పెషల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, నష్టపోయిన ఇల్లు ఎలక్ట్రికల్ వస్తువులకు నష్ట పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు శోభ, శ్రీను, లక్ష్మి,సురేష్, రవీందర్, అశోక్, సత్తార్, జాస్మిన్, శారదా, సుజాత, లక్ష్మణ్,యశ్వంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.